www.prajanaava.in

Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 8 | వెల రూ.5.00

Published from: Karimnagar, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar

కరీంనగర్ | సంపుటి : 02 | సంచిక : 298 | శనివారం | 26 ఏప్రిల్, 2025

ప్రజానావ పాఠక మహాశయులకు విజ్ఞప్తి

తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి! వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

☎ : 99484 33277 / 7288825681



02

## కాశ్మీర్‌లో ఆర్మీ ఆపరేషన్

- లష్కరే కమాండర్ అల్తాఫ్ హతం



## పాకిస్తాన్‌కు వెళ్లిపోండి

- ఆ తర్వాత ఒక్క క్షణం ఉన్నా చర్యలు తప్పవు
- తెలంగాణలో ఉన్న ఆ దేశస్తులకు డీజీపీ అల్టిమేటం
- త్వరలో ముగియనున్న 200మంది వీసాలు

02

## దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్

03



ఉగ్రవాదాన్ని అంతమొందించాలి

# మేం మద్దతిస్తున్నాం

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- కాశ్మీర్ మృతులకు ఘన నివాళి
- ఒవైసీతో కలిసి క్యాండిల్ ర్యాలీ
- పీపుల్స్‌ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు ప్రదర్శన
- కాంగ్రెస్‌నాయకులతో పాటు విదేశీ ప్రతినిధులు హాజరు

## పహల్గాం కారకులను వదలకండి

### మోదీ జీ.. పాకిస్తాన్‌ను రెండు ముక్కలు చేసి, పీవోకేను భారత్‌లో విలీనం చేయండి

పాకిస్తాన్ ఉగ్రవాదులు భారతదేశంలోకి చొచ్చుకొని వచ్చి పర్యాటకుల మీద దాడి చేయడం హేయమైన చర్య అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే భారత ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. 1971లో ప్రధాని ఇందిరాగాంధీ పాకిస్థాన్‌ను రెండు ముక్కలు చేశారని... ఇప్పుడు మళ్లీ ఆ దేశాన్ని రెండు ముక్కలు చేసి, పీవోకేను హిందూస్థాన్‌లో కలిపేయాలని ప్రధాని మోదీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.



02

## భారత్ సమ్మిట్ ప్రారంభం

- సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి పొంగులేటి

02

02

## కస్తూరి రంగన్ సేవలు నిరుపమానం

నివాళి అర్పించిన సీఎం రేవంత్



## పొంగులేటి పేపలమంటూ వసూళ్లు

- ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు

.. 2లో



02

## కొల్లేరు సరిహద్దులపై మరోసారి పరిశీలన

సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు



## ఫోన్ ట్యాపింగ్ కేసులో వాదనలు

- మాజీ ఐజీ ప్రభాకర్ రావుబెయిల్ పిటిషన్‌పై విచారణ

02



## ఉగ్రదాడిపై అసోం ముస్లిం ఎమ్మెల్యే ప్రేలాపనలు

- దేశద్రోహం కింద అరెస్ట్

03

# పాక్ పౌరుల జాబితా పంపండి



- రాష్ట్రాల సీఎంలకు అమిత్‌షా ఆదేశం
- అటారీ-వాఘా సరిహద్దుకు పాక్ పర్యాటకులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25:** ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న

మిగతా 2 లో

## సిద్దిపేటకు తెలంగాణకు పేగుబంధం

- ఆనాడు కేసీఆర్ ఇక్కడి నుంచే కదిలారు
- యువత ర్యాలీని ప్రారంభించిన హరీశ్ రావు

03



ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..



# ఉగ్రవాదాన్ని అంతమొందించాలి



**ప్రజానావ, హైదరాబాద్:** పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని భారత్ ముక్తకంఠంతో నినదిస్తోంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పాక్ పై దౌత్యపరమైన దాడికి తెరలేపింది. దేశం మొత్తం పాక్ కు వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేస్తోంది. ముష్కరుల దాడిలో మ-రణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్నారు. డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్, ఎంపి ఒవైసీ, మంత్రులు పాల్గొన్నారు. హైదరాబాద్ పీపుల్స్ ప్లాజా నుంచి నెక్లెస్ రోడ్, ఇందిరా గాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.. ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు.. ర్యాలీలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నాయి.. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. పర్యాటకులపై దాడి చేసి చంపడం తీవ్రమైన ఘటన.. అందరం ఒక్క-టై తీవ్రవాదంపై పోరాడాలి.. భారత ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు మద్దతు ఇవ్వాల్సిన సమయం ఇది.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.. దాడులకు పాల్పడిన వారికి తగిన బుద్ధి చెప్పాలి.. పార్టీలకు అతీతంగా పని చేయాలి.. తీవ్రవాదాన్ని అంతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.



# నోవాటెల్‌లో భారత్ సమ్మిట్ ప్రారంభం

**ప్రజానావ, హైదరాబాద్:** హెచ్ఐసీసీలోని నోవాటెల్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' జరుగుతోంది. పెట్టుబడులు, న్యాయం, అహింస, ప్రపంచ శాంతి లక్ష్యంగా దీన్ని నిర్వహిస్తున్నారు. వివిధ దేశాల నుంచి ప్రతినిధులు తరలివచ్చారు. భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులకు ఘనస్వాగతం లభించింది. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా కళాకారులు, పలువురు కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. బోనాల డప్పులు, సాంస్కృతిక కార్యక్రమాలతో సదస్సుకు వారిని ఆహ్వానించారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు విదేశీ ప్రతినిధులు మంత్రముగ్ధులయ్యారు. భారత్ సమ్మిట్ - 2025 లో డెలిగేట్స్ సదస్సులో సమాచార పౌర సంబంధాలు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిపాల్గొన్నారు. ఎంపీ లు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఫీన్ ల్యాండ్, థాయ్ లాండ్, బ్రిటన్ తదితర దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ కేంద్ర మంత్రి దిగ్విజయ్ సింగ్ ఈ.సదస్సుకు సమన్వయ అధికారిగా వ్యవహరించారు.

# పొంగులేటి పీఏలమంటూ వసూళ్లు

**ప్రజానావ, హైదరాబాద్:** ఈజీ మనీకి అలవాటు పడి సైబర్ మోసాలకు పాల్పడే వారు కొందరైతే.. మరికొందరేమో పొలిటికల్ లీడర్స్‌ను అడ్డం పెట్టుకుని సంపాదించాలని చూస్తుంటారు. తప్పు చేస్తే ఎప్పటికైనా దొరకాల్సిందే కదా.. ఇదే రీతిలో ఇద్దరు వ్యక్తులు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డీ పర్సనల్ అసిస్టెంట్స్ మంటూ అమాయకులను మోసం చేస్తున్నారు. చివరికి వీరి బాగోతం బట్టబయలు కావడంతో పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్సనల్ అసిస్టెంట్ ( పిఎ) ల మని చెప్పి అమాయకులను మోసగిస్తున్న ఇద్దరు వ్యక్తులను నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బుస్సా వెంకటరెడ్డి (34), మచ్చ సురేష్(30) హైదరాబాద్ నాగోల్‌లో నివాసముంటున్నారు. వీరు మంత్రిగారి పీఏలమంటూ రెవెన్యూ అధికారులు, పోలీసులకు ఫోన్లు చేసి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి వచ్చిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఇక నుంచి తన పీఏలమంటూ ఎవరైనా ఫోన్ చేస్తే, ఎలాంటి చిన్న అనుమానం కలిగినా సచివాలయంలోని తన కార్యాలయం 040-23451072 /040-23451073 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు సూచించారు. ఎవరైనా ఈ విధంగా అధికారాన్ని దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కస్తూరి రంగన్ సేవలు నిరుపమానం

**ప్రజానావ, హైదరాబాద్:** ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ చైర్మన్, పద్మ విభూషణ్ డాక్టర్ కృష్ణస్వామి కస్తూరిరంగన్ మృతి పట్ల సిఎం రేవంత్ రెడ్డి సంతాపం తెలియజేశారు. భారతీయ అంతరిక్ష పరిశోధనా రంగంలో కస్తూరి రంగన్ విశేష సేవలు అందించారని ఆయన గుర్తు చేసుకున్నారు. 1994 నుంచి 2003 వరకు ఇస్రో చైర్మన్‌గా, ముఖ్యంగా పిఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ ప్రయోగాల్లో ఆయన పోషించిన పాత్ర దేశం మరిచిపోదని సిఎం పేర్కొన్నారు. రాజ్యసభ సభ్యుడిగా, జేఎన్యూ వైస్ ఛాన్సలర్‌గా, కేంద్ర ప్రభుత్వ అంతరిక్ష విభాగం కార్యదర్శిగా, ప్రణాళికా సంఘం సభ్యుడిగా అనేక పదవుల్లో విశేష సేవలు అందించిన డాక్టర్ కస్తూరి రంగన్ మృతి దేశానికి లోటని, ఒక గొప్ప ఖగోళ శాస్త్రవేత్తను దేశం కోల్పోయిందని సిఎం రేవంత్ పేర్కొన్నారు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని సిఎం రేవంత్ ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సాన-ుభూతిని తెలియజేశారు.

# కొల్లేరు సరిహద్దులపై మరోసారి పరిశీలన

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 :** కొల్లేరుపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కొల్లేరు సరిహద్దులపై మరోసారి పరిశీలన జరపాలని సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి జస్టిస్ బీఆర్. గవాయి ధర్మాసనం ఆదేశాలు ఇచ్చింది. కొల్లేరు వన్యప్రాణుల అభయారణ్యంపై తనిఖీ జరపాలని కేంద్ర సాధికార కమిటీకి సూచించింది. కొల్లేరులో ప్రైవేటు భూములను నోటిఫై చేయడంపై ప్రైవేటు మత్స్యకారుల సంఘం సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కొల్లేరు ప్రస్తుత స్థితిపై నివేదిక అందించాలని సీఈసీకి ఆదేశాలు ఇచ్చింది. ఏపీ వెట్ ల్యాండ్ స్టేట్ అథారిటీ సుప్రీంకోర్టు ఆదేశాలను సరిగా అమలు చేస్తున్నారో లేదోనని నివేదిక ఇవ్వాలని చెప్పింది. కొల్లేరు సరిహద్దులను పరిశీలించాలి, నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు స్టాండింగ్ కమిటీ తీర్మానాలను, కొల్లేరు సరిహద్దులపై ఆర్ సుకుమార్ కమిటీ ఇచ్చిన నివేదికను పరిశీలించి సమస్యను పరిగణలోకి తీసుకొని పరిష్కరించాలని సూచించింది. వన్యప్రాణుల సంరక్షణ చట్టంకు అనుగుణంగా కొల్లేరు వన్యప్రాణుల అభయారణ్యం నోటిఫై చేశారా? కొల్లేరులో ఉన్న ప్రైవేటు భూ యజమానుల హక్కులను ఎలా సెటిల్ చేశారు. 12 వారాల్లోగా సుప్రీంకోర్టులో నివేదిక అందజేయాలని ఆదేశాలు జారీ చేసింది.





# కాశ్మీర్‌లో ఆర్మీ ఆపరేషన్

## లష్కరే కమాండర్ అల్తాఫ్ హతం



**శ్రీనగర్, ఏప్రిల్ 25:** జమ్మూకశ్మీర్‌లో ఉగ్ర మూకలపై భద్రతా దళాలు తుపాకులు గర్జిస్తున్నాయి. తాజాగా లష్కరే టాప్ కమాండర్ అల్తాఫ్ లల్లీని మట్టుబెట్టాయి. పహల్గాం దాడిలో పాల్గొన్న వారి కోసం జల్లెడపడుతున్న భద్రతా దళాలకు బందీపొరాలో అల్తాఫ్ ఆచూకీ తెలిసింది. శుక్రవారం ఉదయం ఆర్మీ పోలీసు దళాలు జాయింట్ ఆపరేషన్ చేపట్టా యి. ఈక్రమంలో ఉగ్రవాదులను గుర్తించడంతో ఎన్‌కౌంటర్ మొదలైంది. తొలుత ఓ ఉగ్రవాది గా యపడ్డాడు. ఆ తర్వాత భద్రతా దళాల్లోని అధికారి బాడీగార్డులకు తూటాలు తాకాయి. ఈక్రమంలో అల్తాఫ్‌ను మట్టు-బెట్టాయి. ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వి వేది కశ్మీర్‌లో అడుగుపెట్టిన వేళ ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకోవడం గమనార్హం. పహల్గాంలో ఉగ్ర దాడి వెనక లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్ పాత్ర నేరు గా ఉన్నట్లు దర్యాప్తు బృందాలు గుర్తించాయి. కశ్మీర్ లో చురుగ్గా పనిచేస్తున్న మాడ్యూల్‌ను అతడే స్వయంగా నియంత్రిస్తున్నట్లు గుర్తించారు. దీనిలో అత్యధిక మంది విదేశీ ఉగ్రవాదులు, కొందరు మాత్రమే స్థానికులు ఉండేటట్లు- చూసుకొన్నారు. వీరికి అండగా క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ, లాజిస్టిక్స్, దాక్కొనేందుకు ప్రదేశాలు ఏర్పాటు-చేసేందుకు కొందరు స్థానికులు పనిచేసేవారు. ఈ ఉగ్రబృందం కొన్నేళ్ల నుంచి ఇక్కడ చాలా దాడుల్లో పాల్గొంది. రెండేళ్లలో జరిగిన సోనమార్గ్, బూటపత్రి, గందర్బాల్ జరిగిన హైప్రొఫైల్ దాడుల్లో కూడా ఇవి పాల్గొన్నాయి. గతేడాది అక్టోబర్‌లో బూటపత్రిలో ఇద్దరు ఆర్మీ సిబ్బందిని హత్య చేసింది. అదే నెలలో సోనమార్గ్ సొరంగంలో పనిచేస్తున్న ఆరుగురు కార్మికులను కాల్చిచంపింది. ఈ ఉగ్ర బృందంలో కీలక సభ్యుడైన జునైద్ అహ్మద్ భట్ డిసెంబర్‌లో భద్రతా దళాలు దాచిగామ్ వద్ద ఎన్‌కౌంటర్ చేశాయి. మిగిలిన ఉగ్రవాదులు పారిపోయారు. ఆ తర్వాత ఈ బృందం చాలాకాలం అడవుల్లో ఎవరి కంటా పడకుండా గడిపింది. ఈ బృందం నేరుగా హాఫీజ్ సయీద్, అతడి డిప్యూటీ-సైఫుల్లా నుంచే ఆర్డర్లు తీసుకొనేది. ఇం-టె-లిజెన్స్ బృందాల అంచనాల ప్రకారం వీరికి భావజాలంతోపాటు- ఇతర ఏర్పాట్లు- వ్యూహాత్మకంగా సలహాలు, సూచనలు పాక్ ఇం-టె-లిజెన్స్ ఏజెన్సీ, మిలిటరీ నుంచి వచ్చేవని తెలిపారు. ఈ ఉగ్ర మూక పహల్గాంలో మూడు ప్రదేశాల్లో అత్యధికమందిని చంపారు. తొలుత ఒకచోట ఐదుగురిని కాల్చగా.. మైదాన ప్రాంతంలో ఇద్దరిని.. పారిపోయేందుకు యత్నించిన వారిలో చాలామందిని కంచె వద్ద హత్య చేశారు. ఈ ఉగ్రమూకలో హాషీమ్ ముసా, అలిభాయ్ పాక్ జాతీయులు. ఈ మొత్తం బృందంలో ప్రతి సభ్యుడిపైనా ప్రభుత్వం రూ.20 లక్షల రివార్డ్‌ను ప్రకటించింది.

# పాకిస్తాన్‌కు వెళ్లిపోండి



**ప్రజానావ, హైదరాబాద్:** తెలంగాణలో వీసాలతో ఉన్న పాక్ పౌరులు వెంటనే దేశం విడిచి వెళ్లాల ని, లేకుంటే చర్యలు తప్పవని డిజిపి హెచ్చరించా రు. పహల్గామ్ ఉగ్రదాడి నేప థ్యంలో కేంద్ర ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్తాన్‌ను అన్ని రకాలుగా దెబ్బ కొట్టడానికి సిద్ధమైంది. ఇందులో భాగంగా పాకిస్తానీల వీసాలను రద్దు చేసింది. 48 గంటల్లో పాకిస్తానీ లు దేశం వదలి వెళ్లిపోవాలని ఆదేశించిం ది. ఇక, తెలంగాణ పోలీసులు శాఖ కూడా వీ సాల రద్దు నేపథ్యంలో రాష్ట్రంలో ఉంటున్న పాకి స్తానీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మే-రకు తెలంగాణ రాష్ట్ర డీజీపీ జితేందర్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రక టనలో ..తెలంగాణలో ఉన్న పాకిస్తానీలు వెంటనే తమ దేశానికి వెళ్లిపోవాలి. పాకిస్తానీల వీసాలు 27 తర్వాత పనిచేయవు. మెడికల్ వీసాల మీద ఉ న్నవారికి ఏప్రిల్ 29 వరకు మాత్రమే గడువు ఉ ంది. లాంగ్ టర్మ్ వీసాలు కలిగిన వారికి ఈ నిబంధన వర్తించదు. పాకిస్తానీలు తమ దేశానికి అటారి బార్డర్ నుంచి వెళ్లొచ్చు. ఈనెల 30 వరకు అటారి బార్డర్ తెరుచుకుని ఉంటుంది. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు ప్రకారం పాకిస్తానీలు తమ దేశానికి వెళ్లిపోవాల్సిందే. ఒకవేళ అక్రమంగా తెలంగాణలో ఉంటే న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



# ఫోన్ ట్యాపింగ్ కేసులో వాదనలు

## మాజీ ఐజీ ప్రభాకర్ రావుబెయిల్ పిటషన్‌పై విచారణ

**ప్రజానావ, హైదరాబాద్:** తెలంగాణలో తీవ్ర చర్చనీయాంశమైన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐజీ ప్రభాకర్‌రావు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ఆయన తరఫున ప్రముఖ న్యాయవాది సి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ప్రభాకర్‌రావు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారని, ముందస్తు బెయిల్ ఇస్తే వెంటనే హైదరాబాద్ వస్తారని కోర్టుకు వివరించారు. ఆయన 30 ఏళ్లకు పైగా వివిధ హోదాల్లో పని చేశారని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆయన క్యాన్సర్‌తో బాధపడుతున్నారని వివరించారు. ఇదే కేసులో నిందితుడిగా ఉన్న శ్రవణ్‌రావు ముందస్తు బెయిల్ పొందారని, అందువల్ల ప్రభాకర్‌రావుకు కూడా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. బెయిల్ ఇస్తే దర్యాప్తునకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నారని, రాజకీయ కక్ష సాధింపు చర్యగా ఫోన్ ట్యాపింగ్ కేసు పెట్టారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ సాక్ష్యాలను ధ్వంసం చేశారన్నది నిజం కాదని వాదించారు. పోలీసుల తరఫున సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. 65 ఏళ్ల వయసుందన్న సాకుతో ప్రభాకర్‌రావు దర్యాప్తు నుంచి తప్పించుకోలేరన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు- పూర్తి ఆధారాలు ఉన్నాయని, హార్డ్‌డిస్క్‌లను ధ్వంసం చేసి నీళ్లలో పడేసినట్లు దర్యాప్తులో తేలిందని లూథ్రా న్యాయస్థానానికి వివరించారు. ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయొద్దని కోరారు. ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం.. తదుపరి విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది.

# పాక్ పౌరుల జాబితా పంపండి

మొదటి పేజీ తరువాయి

పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన స్వయంగా ఫోన్ చేసి.. వారికి ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. మీ మీ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని సూచించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన విదేశీ కార్యదర్శులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేశారు. మరోవైపు భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు 48 గంటల లోపు దేశం విడిచివెళ్లాలంటూ ఆదేశించింది. దీంతో ఇప్పటికే భారత్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు.. స్వదేశం వెళ్లేందుకు అటారీ సరిహద్దు వద్ద క్యూ కట్టారు. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పాకిస్థానీయులను సైతం భారత్‌ను పంపేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. అందులోభాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫోన్ చేసి.. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వివరించారు. జమ్మూ కాశ్మీర్‌లో అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై కేంద్రం సీరియస్ అయింది. అందులోభాగంగా పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆ క్రమంలో భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులకు జారీ చేసిన వీసా గడువు ఏప్రిల్ 27వ తేదీతో ముగిస్తుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ లోపు వారంతా దేశం వీడి వెళ్లవలసి ఉంటు-ందని పేర్కొంది. దీంతో భారత్‌లో పర్యటిస్తున్న అనేక మంది పాకిస్థాన్ జాతీయులు పంజాబ్‌లోని అటారీ వాఘా సరిహద్దు ద్వారా తమ దేశానికి తిరిగి ప్రయాణమయ్యారు. తమ బంధువులను కలుసుకునేందుకు తాము 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని వారు పేర్కొన్నారు. అంతేకాదు.. ఈ ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో అటారీ-వాఘా సరిహద్దును అధికారులు మూసివేసిన విషయం విదితమే. అలాగే న్యూఢిల్లీలోని పాకిస్థాన్ రాయబారీ కార్యాలయంలోని దౌత్యవేత్తతోపాటు- మిగిలిన అధికారులు దేశం వీడి వెళ్లాలని ఆదేశించింది. అందుకోసం వారికి వారం రోజుల గడువు విధించింది. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మ-రణించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్‌కు సింధు జలాలను నిలిపివేసింది. అలాగే అటారీ సరిహద్దును మూసి వేసింది. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమైంది. దాదాపు 3 గంటల పాటు జరిగిన ఈ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకొంది.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
శనివారం 26 ఏప్రిల్ 2025 | కరీంనగర్ | 3

# సిద్దిపేటకు తెలంగాణకు పేగుబంధం

**ఆనాడు కేసీఆర్ ఇక్కడి నుంచే కదిలారు**

**యువత ర్యాలీని ప్రారంభించిన హరీశ్ రావు**



**ప్రజానావ, సిద్దిపేట:** తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు పేగు బంధం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నేడు విద్యార్థులు, యువత చేపట్టిన పాదయాత్ర రేపు బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి విజయ యాత్రగా కాబోతున్నదని చెప్పారు. సిద్దిపేట నియోజకవర్గం కేంద్రం రంగదాంపల్లి అమర వీరుల స్థూపం నుంచి వరంగల్ సభ వద్దకు వెయ్యి మంది విద్యార్థి, యువత చేపట్టిన పాదయాత్రను హరీశ్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..నాడు సిద్దిపేట నుంచే కేసీఆర్ సైకిల్ యాత్ర చేపట్టి వరంగల్ సభకు ఊళ్లకు ఊళ్లు కదిలించారని గుర్తుచేశారు. చాలా పార్టీలు పుడుతుంటాయి, పోతుంటాయి.. కానీ బీఆర్ఎస్ మాత్రం లక్ష్యాన్ని ముద్దాడిందని తెలిపారు. కేసీఆర్ అనే ఒక గొంతు కోట్ల గొంతుకలను ఏకం చేసిందన్నారు. 14 ఏండ్ల ఉద్యమం, పదేండ్ల ప్రభుత్వం, ఇప్పుడు ఏడాదిన్నర ప్రతిపక్షం.. ఏ పాత్ర అయినా బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ పక్షమేనని స్పష్టం చేశారు. లంకలో రావణుడి అరాచకాలను అరికట్టడానికి ఆనాడు రామదండు కదిలింది. నేడు మన రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎదిరించడానికి ఈ గులాబీ దండు కదిలిందని చెప్పారు. 'కాశ్మీర్‌లోని పెహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారికి 2 నిమిషాలు శ్రద్ధాంజలి ఘటిద్దాం. ఈరోజు మన సిద్దిపేట నుంచి పాదయాత్రలో బయలుదేరిన విద్యార్థి యువ మిత్రులకు, ఉద్యమకారులకు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరికీ శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నా. 44 డిగ్రీల ఎండను కూడా లెక్క చేయకుండా 1500 మంది ఈనెల 27న వరంగల్‌లో జరగబోయే పార్టీ రజతోత్సవం కోసం స్వచ్ఛందంగా తరలివచ్చిన మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు.



# దేశ ఐక్యతను దెబ్బతీసే చర్యలు సహించం

- కఠిన చర్యలకు కేంద్రం ఉపక్రమించాలి
- ఎలాంటి చర్యకైనా కాంగ్రెస్ మద్దతు ఉంటుంది
- మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్

**ప్రజానావ, హైదరాబాద్:** దేశ ఐక్యతను దెబ్బతీసే కుట్రలనైనా గట్టిగా తిప్పికొట్టాలని కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ విదేశాంగ శాఖ మంత్రి సల్మాన్ ఖుర్షిద్ అన్నారు. ఇందుకోసం ఎలాంటి నిర్ణయమైనా కాంగ్రెస్ మద్దతు ఉంటుందని అన్నారు. ఉగ్రదాడులను తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకు కొన్ని నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని సల్మాన్ ఖుర్షిద్ సూచించారు. హైదరాబాద్ వేదికగా గ్లోబల్ జస్టిస్, సమానత్వం, ప్రగతిశీల సహకారంపై 100కి పైగా దేశాల ప్రాతినిధ్యంతో ప్రొగ్రెసివ్ అలెయెన్స్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే భారత్ సమ్మిట్ 2025 సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడి, తదనంతర పరిణామాలపై స్పందించారు. ఈ ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య పెరిగిన ఉద్రిక్తతలపై మాట్లాడుతూ ఇది తప్పుల గురించి మాట్లాడాల్సిన సమయం కాదు. జాతీయ ఐక్యతను ప్రదర్శించే సమయం. ఇది మన దేశంపై జరిగిన దాడి. మన సోదరభావం, సామరస్యత, సంస్కృతికి సవాల్. దేశ ప్రజలందరితో పాటు రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని నిశ్చయించుకున్నాయి. దేశ ప్రయోజనాల కోసం కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకున్నా కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి మద్దతు ఇస్తుందని తాము ఇప్పటికే చెప్పామన్నారు. ఈ సమయంలో కేంద్రం నుంచి నిర్దిష్టమైన, దృఢమైన చర్యలు ఉంటాయని ఆశిస్తున్నామని అన్నారు. పాక్‌తో సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడంపై స్పందించిన ఖుర్షిద్.. పాక్‌ని దెబ్బకొట్టేలా ఇది కేవలం ఒక అడుగు మాత్రమే అని అన్నారు. కానీ, మనకు జరిగిన నష్టానికి ఇది ఓ నిర్ణయాత్మకమైన ప్రతిస్పందన అవుతుందని ఎవరూ విశ్వసించడంలేదని పేర్కొన్నారు. తర్వాత ఏం జరుగుతుందో వేచి చూడాల్సి ఉందని తెలిపారు. బిహార్‌లోని మధుబనిలో నిన్న జరిగిన సభలో మోదీ అకస్మాత్తుగా ఇంగ్లిష్‌లో ప్రసంగించడం అసెంబ్లీ ఎన్నికల వేళ రాజకీయ వ్యూహంలో భాగమా? అని వస్తోన్న ప్రశ్నలకు స్పందిస్తూ.. ఇది ఎన్నికల ర్యాలీలు లేదా ఎన్నికల సమయం అని మేం అనుకోవడంలేదు. దేశ ఐక్యతపై దాడి జరిగింది. జాతీయ ఐక్యతను బలోపేతం చేయడం మనందరి బాధ్యత. రాహుల్ గాంధీ ఈరోజు ఇక్కడికి రావడానికి బదులుగా కశ్మీర్ వెళ్లడానికి కారణం కూడా ఇదే. గాయాలను నయం చేసేలా యావత్ దేశానికి సందేశం పంపడం కోసమే ఆయన అక్కడికి వెళ్లారని ఖుర్షిద్ చెప్పారు.



# దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

**ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం**

**శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్**

**శ్రీనగర్, ఏప్రిల్ 25:** పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్ సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. 'క్షతగాత్రుల్లో ఒకరిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినందున వారిని కలుసుకోలేకపోయాను. కుటుంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటితంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుంటు-న్నా' అని రాహుల్ చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మె-ుత్తం ప్రతిపక్షాలు ఉగ్ర దాడిని ఖండించాయని, ప్రభుత్వానికి దన్నుగా ఉన్నాయని తెలిపారు. రాహుల్ జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కలుసుకున్నారు. పహల్‌గామ్‌లో పరిణామాల గురించి ఆయనకు వారిద్దరు వివరించారు. 'మా పార్టీ వారికి మద్దతు ఇవ్వబోతున్నదని వారిద్దరికీ హామీ ఇచ్చాను' అని రాహుల్ తెలియజేశారు. రాహుల్ అంతకుముందు వర్తకుల ప్రతినిధివర్గాన్ని, విద్యార్థుల నాయకులను, పర్యాటక రంగానికి సంబంధించినవారిని కలుసుకున్నారు.

# శుభం ద్వివేది కుటుంబానికి యోగి పరామర్శ

**కుటుంబసభ్యుల రోదనలతో కన్నీరు చిందించిన యోగి**



**కాన్పూర్, ఏప్రిల్ 25:** జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. కుటుంబసభ్యులతో కలిసి సరదాగా విహార యాత్రకు వచ్చిన వారికి విషాదమే మిగిలింది. ఉగ్రదాడిలో చనిపోయిన వారిలో కాన్పూర్‌కు చెందిన శుభం ద్వివేది ఒకరు. భార్యతో కలిసి శుభం వివాహరయాత్రకు పహల్గామ్‌కు వచ్చి ఉగ్రతూటాలకు బలయ్యారు. శుభంకు రెండు నెలల క్రితమే వివాహం జరిగింది. విహహం జరిగి, ఎంతో మంచి భవిష్యత్ ఉన్న శుభం.. ముష్కరుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోవడం ప్రతిఒక్కరినీ కలిచి వేసింది. అలాగే యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా తీవ్ర భావోద్వేనికి గురయ్యారు. కన్నీరు పెట్టు-న్నారు. యోగి ఆదిత్యనాథ్‌కు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఉగ్రమూకల దాడిలో అమరుడైన శుభం ద్వివేది కుటుంబాన్ని పరామర్శించేందుకు యూపీ సీఎం యోగి వెళ్లారు. సీఎంను చూడగానే శుభం భార్య ఐష్ణయ కన్నీరుమున్నీరుగా విలపించారు. శుభం తండ్రిని ముఖ్యమంత్రి ఓదార్చారు. తప్పుకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. శుభం తల్లిదండ్రులకు ఆయన ఒక్కడే సంతానమని, రెండు నెలల క్రితమే వివాహం జరిగినట్లు చెప్పారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అలాగే శుభం కుటుంబ సభ్యులకు సీఎం యోగి సానుభూతిని తెలియజేశారు.కాగా.. శుభం ఇంటికి సీఎం యోగా వెళ్లగానే అక్కడ ఒక ఉద్వేగభరితమైన వాతావరణం నెలకొంది. సీఎంను చూడగానే శుభం కుటుంబసభ్యులు కంటతడి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా శుభం భార్య చెప్పిన మాటలతో ముఖ్యమంత్రి యోగి కూడా చలించిపోయారు. 'ఉగ్రమూకల దాడిలో నా భర్త మరణించాడు.. సార్ మేము ప్రతీకారం తీర్చుకోవాలని అనుకుంటున్నాం' అంటూ కన్నీరు పెట్టుకుంటూ ఐష్ణయ చెప్పిన మాటలతో యూపీ సీఎం కూడా తనను తాను నియంత్రించుకోలేకపోయారు. అన్ని విధాలుగా ఆదుకుంటామని.. తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. యూపీ సీఎం యోగీ.. శుభం ఇంటి నుంచి కన్నీరు పెట్టుకుంటూ వెళ్తున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోను చూసి నెటిజన్లు కూడా భావోద్వేగానికి గురవుతున్నారు. ఇక.. శుభం ద్వివేది అంత్యక్రియలు గురువారం ప్రభుత్వ అధికారికి లాంఛనాలతో నిర్వహించారు. దేవోరి ఘాట్‌లో వేలాది మంది ప్రజలు శుభంకు కన్నీటితో వీడ్కోలు పలికారు.

# ఉగ్రదాడిపై అసోం ముస్లిం ఎమ్మెల్యే ప్రేలాపనలు

**దేశద్రోహం కింద అరెస్ట్ చేసిన పోలీసులు**



**గౌహతి, ఏప్రిల్ 25:** అసోం ముస్లిం ఎమ్మెల్యే ఒకరు కాశ్మీర్ ఉగ్రదాడిపై పిచ్చికూతలు కూశాడు. దానికి అతడిని వెంటనే అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్నాడు. ఉగ్రవాదులకు మద్దుతగా చేసిన వ్యాఖ్యలపై ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో మంగళవారం జరిగిన ఉగ్రదాడి గురించి అందరికీ తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు పర్యటకులపై కాల్పులు జరపగా.. మొత్తంగా 28 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 20 మంది వరకు గాయపడ్డారు. ఈ ఉగ్రదాడిని భారత్‌తో పాటు ప్రపంచ దేశాలు ఖండిస్తున్నాయి. కానీ.. ఈ దాడిపై అస్సాంలో విపక్ష పార్టీ ఏఐయూడీఎఫ్ ఎమ్మెల్యే అమినుల్ ఇస్లామ్ పాకిస్థాన్‌కు మద్దతు పలికాడు. ప్రస్తుత పెహల్గామ్ ఉగ్రదాడి, అంతకుముందు 2019లో జరిగిన పుల్వామా ఉగ్రదాడి ఘటనలను ప్రభుత్వ కుట్రలో భాగమేనని దుర్మార్గపు వ్యాఖ్యలు చేశాడు. దీంతో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. ఎమ్మెల్యే అమినుల్ ఇస్లామ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయనపై దేశద్రోహం కేసు నమోదు చేసినట్లు సీఎం హిమంత బిశ్వ శర్మ వెల్లడించారు. బీఎన్ఎస్ సెక్షన్లు కింద కేసు నమోదైంది. మరోవైపు.. అమినుల్ వ్యాఖ్యలపై ఏఐయూడీఎఫ్ పార్టీ స్పందించింది. ఇతను చేసిన వ్యాఖ్యలతో తమకు ఎలాంటి సంబంధం లేదని.. ఈ వ్యాఖ్య తన వ్యక్తిగతమని చెప్పుకొచ్చింది. పాకిస్థాన్‌కు వత్తాసు పలుకుతూ మాట్లాడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అస్సాం హిమంత బిశ్వ శర్మ హెచ్చరించారు.

# ఇస్రో శాస్త్రవేత్త కస్తూరిరంగన్ కన్నుమూత



**బెంగళూరు, ఏప్రిల్ 25:** ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్(84) కన్నుమూశారు. బెంగళూరులోని ఆయన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన పూర్తి పేరు కృష్ణస్వామి కస్తూరి రంగన్. కేరళలోని ఎర్నాకులంలో ఆయన జన్మించారు. ముంబై యూనివర్సిటీలో ఫిజిక్స్‌లో మాస్టర్స్ చేసిన రంగన్.. అహ్మదాబాద్ ఫిజికల్ రీసెర్చ్ లాబోరేటరీ నుంచి 1971లో డాక్టరేట్ అందుకున్నారు. 1990 నుంచి 1994 వరకూ ఆయన యూఆర్ఎసి డైరెక్టర్‌గా పని చేశారు. 1994 నుంచి 2003 వరకూ తొమ్మిదేళ్ల పాటు-భారతీయ అంతరీక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఛైర్మన్‌గా సేవలు అందించారు. జెఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003-2009 వరకూ ఆయన రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. దీంతో పాటు- మోదీ సర్కార్ తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ము-ుసాయిదా కమిటీకి అధ్యక్షుడిగా రంగన్ పని చేశారు. ఇస్రో శాస్త్రవేత్త నంబీ నారాయణన్ మీద దేశద్రోహం ఆరోపణలు వచ్చినప్పుడు ఇస్రో ఛైర్మన్‌గా ఉంది కస్తూరి రంగనే. 1969లో ఆయన లక్ష్మిని వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు సంతానం. శుక్రవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచినట్లు-కుటుంబసభ్యులు వెల్లడించారు. కస్తూరిరంగన్ 1990-1994 వరకు యూఆర్ఎసీ డైరెక్టర్‌గా పనిచేశారు. అనంతరం ఆయన 9 ఏళ్లపాటు- (1994-2003) ఇస్రో ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఆయన హయాంలో ఇస్రో తొలి లూనార్ మిషన్‌కు అడుగులు పడ్డాయి. జేఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా కస్తూరిరంగన్ పనిచేశారు. 2003-09 మధ్య రాజ్యసభ సభ్యుడిగానూ ఉన్నారు. అంతేకాకుండా ప్రణాళికా సంఘం సభ్యుడిగానూ సేవలందించారు. అలాగే, 2004 నుంచి 2009 మధ్య కాలంలో బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్‌కు డైరెక్టర్‌గా పనిచేశారు.

# పాక్‌లో ఉగ్రదాడులకు భారత్ ప్లాన్

**రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు**

**పాక్‌కు తిరిగి చేరుకుంటున్న పౌరులు**



**ఇస్లామాబాద్, ఏప్రిల్ 25:** పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ పూర్తి యుద్ధానికి బదులుగా, విస్తృత ఉగ్రవాద దాడిని ప్లాన్ చేస్తోందని ఆరోపించారు. మా సమాచారం ప్రకారం, భారతదేశం పూర్తి యుద్ధానికి బదులుగా పాకిస్తాన్ అంతటా విస్తృత ఉగ్రవాద దాడులను ప్లాన్ చేస్తోంది. ఆ ఉగ్రవాద దాడుల్ని తిప్పికొట్టేందుకు మేము పూర్తిగా సిద్ధంగా ఉన్నాము. అయితే, అలా జరిగితే, అది ప్రతిఫలంగా ఉంటుంది. పాక్ పౌరులు సురక్షితంగా లేకుంటే, వారిపై దాడి జరిగితే, భారత పౌరులు సురక్షితంగా ఉండరు. భారత్ చేసిన దాడి కారణంగా ఒక్క పాకిస్తాన్ పౌరుడు మరణించినా, భారతదేశం భారీ మూల్యం చెల్లించేలా చేస్తాం అని ఆసిఫ్ అన్నారు. పాకిస్తాన్ తన సార్వభౌమాధికారం, భద్రతకు ఏదైనా ముప్పు కలిగితే దృఢమైన ప్రతిస్పందన ఎదుర్కొంటారని భారత్‌కి వార్నింగ్ ఇచ్చింది. భారత్ రాజకీయ ఎజెండానున ముందుకు తీసుకెళ్లడానికి పహల్గామ్ వంటి సంఘటనల్ని వాడుకుంటుందని పాకిస్తాన్ జాతీయ భద్రతా కమిటీ–సమావేశం తర్వాత ఒక ప్రకటనలో పేర్కొంది. సింధు జలాల ఒప్పందం రద్దుని యుద్ధ చర్యగా పాకిస్తాన్ అభివర్ణించింది. పహల్గామ్ ఉగ్ర దాడి జరిగిన తర్వాత పాకిస్తాన్ లోలోపల భయపడుతూనే, భారత ప్రతీకారాన్ని ఎదుర్కోవడానికి సిద్ధమవుతోంది. ఇప్పటికే ఎల్ఓసీ వద్ద పాకిస్తాన్ తన సైన్యాన్ని మోహరించింది. పాక్ ప్రధాని షెహజాబ్ షరీఫ్ నేతృత్వంలో ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది. దీని తర్వాత, భారత్‌పై ప్రతీకార చర్యలకు పాల్పడింది. భారత విమానాలకు పాకిస్తాన్ తన గగనతలాన్ని మూసేయడంతో పాటు– ద్వైపాక్షిక ఒప్పందాలను నిలిపేస్తున్నట్లు, వాణిజ్యాన్ని నిలిపేస్తున్నట్లు ప్రకటించింది. ఇదిలా ఉంటే,భారత్‌లో పర్యటిస్తున్న అనేక మంది పాకిస్థాన్ జాతీయులు పంజాబ్‌లోని అటారీ వాఘా సరిహద్దు గుండా తమ దేశానికి తిరుగు ప్రయాణమయ్యారు. పహల్గాంలో 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు పొట్టనబెట్టుకున్న తర్వాత సార్క్ వీసా పథకం ద్వారా భారత్‌లో పర్యటిస్తున్న పాక్ వాసుల్ని 48 గంటల్లోగా తిరిగి తమ దేశానికి వెళ్లిపోవాలని కేంద్ర ప్రభుత్వం కోరిన విషయం తెలిసిందే. దీంతో వివిధ కారణాల దృష్ట్యా భారత్‌లో పర్యటిస్తున్న పాక్ జాతీయుల్లో కొందరు గురువారం అటారీ–వాఘా సరిహద్దు గుండా వెనక్కు వెళ్లిపోయారు. తమ బంధువులను కలుసుకునేందుకు 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని, ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని కరాచీకి చెందిన ఓ కుటుంబం తెలిపింది. కేంద్ర ఆదేశాల మేరకు బుధవారం అధికారులు అటారీ– వాఘా సరిహద్దును మూసివేశారు.

## సంపాదకీయం



# పాక్ ఎప్పుడూ పక్కలో బల్లెమే!

భారత్‌లో ఉగ్రదాడులు జరినప్పుడల్లా పాక్ బుకాయింపులతో కాలక్షేపం చేస్తుంది. తనకు సంబంధం లేదని చెబుతుంది. ఉగ్రవాదులకు మాదేశంలో స్థానం లేదని చెప్పడం కూడా అలవాటు చేసుకుంది. ముంబై ఉగ్రదాడుల సమయంలోనూ ఇదే చెప్పింది. అలాగే అజ్మల్ కసబ్ గురించి వివరాలు చెప్పినా కసబ్ మా దేశస్థుడు కాదని బొంకింది. చివరకు కసబ్ పుట్టుపూర్వోత్తరాలు బయటపడ్డాక కూడా అదే పాట పడింది. ఇప్పుడు పహల్గాం ఉగ్రదాడితో తమకు సంబంధం లేదని పేర్కొంది. మరి ఢిల్లీలోని పాక్ రాయబాబరి కార్యాలయంలో కేక్ సంబరాలపై ఆ దేశం స్పందించాల్సి ఉంది. ముష్కరులకు పాక్ పూర్తి మద్దతు ఇస్తోందన్న వాదనకు కేక్ వ్యవహారం పక్కా రుజువుగా నిలిచింది. ఇవన్నీ మరచిపోయి బలూచిస్థాన్ ఘటనలను భారత్‌కు అంటగట్టే ప్రయత్నం చేసి చేతులు కాల్చుకుంది. మనం టెర్రరిస్టుల జాబితా సమర్పించినా, వారు పాక్‌లో తిష్టవేసుకుని వున్నా వారిని మాత్రం అప్పగించడం లేదు. హాఫీజ్ సయీద్ లాంటి ఉగ్రవాదులను దాచిపెడుతోంది. వారికి పాలుపోసి పెంచుతోంది. ఇదంతా ఒక ఎత్తయితే దాడి తరవాత పాక్ నాయకులు చేస్తున్న ప్రకటనలు ఆ దేశ కుత్సితాన్ని బయటపెడుతున్నాయి. దాడులను ఏనాడు పాక్ ఖండించడం లేదు. ఆధారాలు చూపితే చర్యలు తీసుకోవడం లేదు. సరికదా తాజాగా కూడా పాక్ నేతల ప్రకటనలు ఉగ్రవాదులకు ఊతమించ్చేలా, పాక్ అండదండలతో వ్యవహారం నడిచినట్లుగా కనిపిస్తోంది. నిజానికి మత ప్రాతిపదికన భారత్‌ను చీల్చుకుని ఏర్పడ్డ పాక్ పాలకులు ఏనాడూ నిజాయితీగా లేరు. భారత్‌ను వం–శత్రువుగా చూపించి పబ్బం గడుపుకోవడం, కాశ్మీర్ బూచి చూపి ప్రజలను వశపర్చుకోవడం తప్ప..ఆ దేశం సర్వ నాశనం అయినా వారికి పట్టింపు లేదు. ఇదంతా నాటి భాతర పాలకులు చేసిన దుర్మార్గపు రాజకీయ క్రీనీడ కారణంగా మనకు సంక్రమించిన రావణకాష్టంగా చెప్పుకోవాలి. దీనికి ఎక్కడో ఓ చోట మందు పెట్టాలి. వ్రణం తీవ్రమయితే కాలు తీసేయాల్సిందే. పాక్ కాల్లూచేతులు విరిచేందుకు వెనకాడరాదు. ఇకపోతే పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడ్డ టెర్రరిస్టుల విషయంలో దాయాది పాక్ దేశ అసలు రంగు ఇప్పుడు బయటపడింది. బయటకు మాత్రం పహల్గాం టెర్రరిస్ట్ దాడితో మాకు సంబంధం లేదని సుద్దాపూస మాటలు మాట్లాడి.. దాడిని ఖండించింది. కానీ పాక్ ఉప ప్రధాని వ్యాఖ్యలతో వారి నిజస్వరూపం బట్టబయలైంది. 28 మంది అమాయక ప్రజలను అత్యంత కిరాతకంగా ఊచకోత కోసిన నరరూప రాక్షసులను పాక్ డిప్యూటీ పీఎం ఇషాక్ దార్ స్వాతంత్ర్య సమరయోధులతో పోల్చాడు. ఆయన వ్యాఖ్యలతో పాక్ వక్రబుద్ధి ప్రపంచదేశాల ముందు మరోసారి తేటతెల్లమైంది. పహల్గాం ఘటనపై ఇషాక్ దార్ ఇస్లామాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ జిల్లాలో దాడులు చేసిన వారు స్వాతంత్ర్య సమరయోధులు అని అభివర్ణించారు. భారత్ సింధూ నది జలాల ఒప్పందాన్ని రద్దు చేయడంపైన కూడా తనకు తోచిన వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్‌లో 240 మిలియన్ల మందికి సింధు నది నీరు అవసరం. మీరు ఆ ఒప్పందాన్ని ఆపలేరు. ఒకవేళ ఇండస్ ట్రీటీ– రద్దు చేస్తే అది యుద్ధ చర్యకు సమానం అని హెచ్చరించారు.ఆ దేశం కూడా అదే విధమైన ప్రతిచర్యను ఎదుర్కొంటుందని అన్నారు. 28 మందిని మానవత్వం లేకుండా మట్టుబెట్టిన ఉగ్రవాదులను పాక్ ప్రధాని ఏకంగా స్వాతంత్ర సమరయోధులతో పోల్చడంపై భారత ప్రజలు భగ్గుమంటున్నారు. ఇదే పాక్ అసలైన బుద్ధి అని విమర్శిస్తు న్నారు. పాక్ సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోంది అనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. పర్యాటకులను మతం ఆధారంగా పరిశీలించి, అడిగి మరీ ఉగ్రమూకలు విచక్షణరహితంగా కాల్పులు జరిపాయి.ముష్కరుల పాశవిక దాడిలో 26మంది అమాయక ప్రజలు మృతి చెందగా.. మరికొందరు పర్యాటకులు బుల్లెట్ గాయాలకు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో పహల్గాంలో దాడికి పాల్పడిన ముష్కరుల కోసం భారత దళాలు జమ్మూ కాశ్మీర్‌ను అణువణువునా శోధిస్తున్నారు. అందరూ నిరాయుధులు.. సామాన్యులు..తమను విడిచిపెట్టాలని బతిమలాడినా ఉగ్రమూకలు పట్టించుకోలేదు. తలకు తూపాకీ గురిపెట్టి అత్యంత కర్కశంగా వారిని కడతేర్చారంటే ఎంతటి మత దురహంకారులో అర్థం చేసుకోవాలి. . కశ్మీర్‌లోని బైసరన్ లోయలో జరిగిన ఈ దాడి వెనక లష్కరే తయ్యబా చీఫ్ హాఫీజ్ సయీద్ హస్తం ఉన్నట్టు తాజాగా వెలుగులోకి వచ్చింది. సయీద్‌తో పాటు అతడి ముఖ్య అనుచరుడు సైఫుల్లా..ఉగ్రమూకలను అమాయకుల మీద ఊసిగొల్పారని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఎల్ఈటీకి అనుబంధంగా ఉన్న కరుడుగట్టిక ఉగ్రవాదుల బృందం బైసరన్‌లో నిర్దాక్షిణ్యంగా 26 మంది అమాయకులను మట్టుపెట్టింది. నిఘా వర్గాల సమాచారం ప్రకారం, ఈ బృందంలో ప్రధానంగా విదేశీ ఉగ్రవాదులు ఉంటారు. వీరికి స్థానిక మిలిటెంట్లు తోపాటు కశ్మీర్‌లో మద్దతుదారులు మరికొందరు పని చేసినట్టు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. పాక్ ప్రభుత్వ మద్దతుతో హాఫీజ్ సయీద్, అతడి ముఖ్య అనుచరులు ఈ ఉగ్రమూకలకు నేరుగా సహాయపడి ఉండొచ్చని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఎప్పుడైనా టెర్రరిస్టులు పాక్ నుంచే వస్తుంటారు. పాక్ నుంచే శిక్షణ పొందుతారు. పాక్ వారిని ఉసిగొల్పుతుంది. కనుక మనం తీసుకునే చర్యలు ప్రపంచం కూడా హర్షించేలా.. పాక్ నడ్డివిరిచేలా ఉండాలి. పాక్ ఇక జన్మలో కోలుకోకుండా చేయాలి. దెబ్బకొడితే జీవితాతంతం మరచిపోకుండా చేయాలి. అప్పుడే మనకు ఈ ఉగ్రదాడుల బెడద ఉండదు. అయితే ఎంతసేపు ఎవరు దాడిచేస్తారో అన్న అప్రమత్తతో పాటు ఉగ్రవాదుల ఏరివేతలో ఇజ్రాయిల్ సహకారం తీసుకుంటే మంచిది.

# జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం ప్రాజెక్ట్

**వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్ఏపై చర్చించి చర్యలు**

**బీఆర్ఎస్ రైతులకు క్షమాపణలు చెప్పాలి**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**




**ప్రజానావ, హైదరాబాద్:** రైతులకు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టుపై అధ్యయం చేస్తామన్నారు. వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్ఏపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవడి అయ్య జాగీరు అని కట్టారని ప్రశ్నిస్తూ.. కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారు అంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టు రావడంతో బీఆర్ఎస్‌పై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నేషనల్ డ్యామ్ సేఫ్టీ ఆథారిటీ ఇచ్చిన నివేదికను చూసి బీఆర్ఎస్ నేతలు సిగ్గు పడాలంటూ మండిపడ్డారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారని.. ఎన్‌డీఎస్ఏ నివేదిక చూసి బీఆర్ఎస్ సిగ్గుపడాలన్నారు. 'మీరే డిజైన్ చేశారు.. మీరే కట్టారు.. మీరుండగానే కూలిపోయింది' అని తెలిపారు. మేడిగడ్డ సుందిళ్ళ నిరుపయోగంగా ఉన్న రికార్డు స్థాయిలో పంటలు పండాయని తెలిపారు. అబద్ధాలు తప్పులపై బతకాలని బీఆర్ఎస్ అనుకుంటోందని.. అది కుదరదని స్పష్టం చేశారు. నిర్మాణం చేసిన వాళ్ళు.. చేయించిన వాళ్ళు రైతులకు ద్రోహం చేశారని ఆరోపించారు. ఎన్‌డీఎస్ఏను రేవంత్ రెడ్డినో.. నేనో వేసింది కాదు. దేశంలో బెస్ట్ ఎక్స్‌పర్ట్స్ ఎన్‌డీఎస్ఏలో ఉన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడే ఎన్‌డీఎస్ఏ వచ్చిందని చెప్పుకొచ్చారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నాము అని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారు..కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

# పీఎస్ఆర్‌కు మూడ్రోజుల పోలీస్ కస్టడీ

**ప్రజానావ, అమరావతి:** ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు కస్టడీ పిటిషన్‌పై విజయవాడ కోర్టులో విచారణ జరిగింది. ఆయన్ను వారం రోజులు కస్టడీకి ఇవ్వాలని కోరుతూ సీఐడీ అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. వాదనలు విన్న న్యాయస్థానం మూడు రోజుల కస్టడీకి అనుమతించింది. ఆది, సోమ, మంగళవారాల్లో సీఐడీ అధికారులు ఆయన్ను కస్టడీకి తీసుకోనున్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విచారించనున్నారు. న్యాయవాదుల సమక్షంలో విచారణ చేయాలని కోర్టు ఆదేశించింది. ముంబయికి చెందిన సినీనటి కాదంబరి జెత్వానీ, ఆమె కుటుంబ సభ్యులపై అక్రమ కేసు బనాయించి వేధించిన కేసులో పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టయ్యారు. ప్రస్తుతం విజయవాడలోని జిల్లా జైల్లో రిమాండు ఖైదీగా ఉన్నారు.

# యాదగిరిగుట్టలో పెరిగిన రద్దీ



**ప్రజానావ, యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీ బాగా పెరిగింది. సెలవుల కారణంగా భక్తులు స్వామివారి దర్శనానికి వచ్చారు. దీంతోఆలయ పరిసరాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. వేసవి సెలవుల దృష్ట్యా భక్తులు ఆలయానికి తరలివచ్చారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి దర్శనానికి భక్తులు క్యూలైన్లలో బారులుతీరారు. ప్రసాద విక్రయశాల, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండకింద విష్ణు పుష్కరిణి, కారు పార్కింగ్, బస్టాండ్ ప్రాంతాల్లో భక్తుల సందడి నెలకొంది. మరోవైపు జమ్మూకశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో ముందస్తుగా దేవస్థానం తమ భద్రతా బలగాలను అప్రమత్తం చేసినట్లు ఈవో భాస్కరరావు తెలిపారు.

# సింధూ జలాలు ఆపేస్తే మీ ఊపిరి ఆపేస్తాం

**మోడీ లక్ష్యంగా హాఫీజ్ ప్రేలాపనలు**



**లాహోర్, ఏప్రిల్ 25:** పాకిస్థాన్ బేస్డ్ ఉగ్రవాద సంస్థ లష్కర్–ఇ–తోయిబా వ్యవస్థాపకుడు హాఫీజ్ ముహమ్మద్ సయీద్ కారుకూతలు కూశాడు. పీఎం మోదీ టార్గెట్ గా పిచ్చి ప్రేలాపనలు చేశాడు. సింధు జలాలను ఆపేస్తే, మీ ఊపిరాపేస్తామంటూ ఉన్మాదపే ప్రేలాపనలు పేలాడు. ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడి వెనుక కూడా 26/11 ముంబయి దాడుల మాస్టర్ మైండ్.. హాఫీజ్ సయీద్ హస్తం ఉన్నట్టు గుర్తించిన సంగతి తెలిసిందే. హాఫీజ్ ముహమ్మద్ సయీద్ పాకిస్తానీ తీవ్రవాది. లష్కర్–ఇ–తోయిబా వ్యవస్థాపకుడు. ఈ ఉగ్ర సంస్థ ప్రధానంగా పాకిస్తాన్ నుండి పనిచేస్తోంది.ఈ విభాగానికి తొలినాళ్లలో షేక్ సాజిద్ గుల్ సుప్రీం కమాండర్‌గా, చీఫ్ ఆపరేషనల్ కమాండర్‌గా బాసిత్ అహ్మద్ దార్ వ్యవహరించారు. ఆ తర్వాత నుంచి లష్కరే చీఫ్ హాఫీజ్ సయ్యద్ కనుసన్నల్లోనే నడుస్తోంది. డిప్యూటీ హెడ్‌గా సైఫుల్లా వ్యవహరిస్తున్నారు. ఈ ఇరూ పాక్ నుంచే ఎల్ఈటీ కార్యకలాపాలను నడిపిస్తున్నారనే అభియోగాలు ఉన్నాయి. పాక్ సైన్యం, ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ టీఆర్ఎఫ్ గ్రూపులకు సైద్ధాంతికపరమైన మద్దతు మాత్రమే కాదు.. అన్నిరకాలుగా మద్దతు ఇస్తున్నాయని భారత గూఢచార సంస్థలు నిగ్గుతేల్చాయి.

# న్యూయార్క్ టైమ్స్ పైత్యం

**పహల్గాం వార్త ప్రజెంటేషన్‌లో తప్పిదం**

**తీవ్రంగా తప్పపట్టిన అమెరికన్ ప్రభుత్వం**




**వాషింగ్టన్, ఏప్రిల్ 25:** పహల్గాం ఉగ్రదాడిపై అమెరికా పత్రిక న్యూయార్క్ టైమ్స్ కవరేజీని అక్కడి ప్రభుత్వం తీవ్రంగా తప్పుపట్టింది. 'హౌస్ ఫారెన్ అఫైర్స్ కమిటీ– మెజార్టీ' ఎక్స్ హ్యాండిల్‌లో ఈ మేరకు పోస్టు చేసింది. వాస్తవానికి ఆ పత్రిక ప్రచురించిన పహల్గాం ఘటన వార్తలో.. దాడి చేసిన వారిని 'టెర్రరిస్టు'లుగా కాకుండా తప్పుదోవ పట్టించేలా 'మిలిటెంట్లు'గా చిత్రీకరిస్తూ శీర్షికను పెట్టింది. అంతేకాదు వార్తలో కూడా మిలి–టె–ంట్లు–, గన్‌మెన్‌లు అని రాసుకొచ్చింది. అలాగే ఇది ఓ సాధారణ కాల్పుల ఘటనలా రాసింది. ఈ వార్త క్లిప్పింగ్‌ను ఎర్రటి అక్షరాలతో సరిచేసిన 'హౌస్ ఫారెన్ అఫైర్స్ కమిటీ– మెజార్టీ' ఎక్స్‌లో పోస్టు చేసింది. హేయ్ న్యూయార్క్ టైమ్స్. నీకోసం ఈ తప్పు మేము సరిచేశాము. ఒక్క ముక్కలో చెప్పాలంటే ఇది 'ఉగ్రదాడి'. ఏది ఏమైనప్పటికీ భారత్ లేదా ఇజ్రాయెల్‌లో ఉగ్రవాదం విషయానికి వచ్చేసరికి న్యూయార్క్ టైమ్స్ నిజాలను మాయం చేస్తుందని ఘాటుగా వ్యాఖ్యానించింది. ఇదిలావుంటేభారత్‌పై అమెరికా విదేశాంగశాఖను ప్రశ్నించి.. ఏదైనా వ్యాఖ్యలు చేయిద్దామని ప్రయత్నించిన పాక్ జర్నలిస్టుకు భంగపాటు ఎదురైంది. దీనికితోడు పహల్గాం దాడి విషయంలో వాషింగ్టన్ న్యూదిల్లీకి ఎంత అండగా ఉందో చెప్పే ఘటన మరొకటి చోటు–చేసుకొంది. భారత్–పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తత నెలకొనడంపై అమెరికా విదేశాంగ ప్రతినిధి టామ్మీ బ్రూస్‌ను ఓ పాక్ జర్నలిస్టు అడిగాడు. దీనికి ఆమె స్పందిస్తూ.. నేను దానిపై ఎటువంటి వ్యాఖ్యలు చేయను. మనం ఇంకో సబ్జెక్టు మాట్లాడుకుందాం. ఇప్పటికే అధ్యక్షుడు ట్రంప్, మంత్రి మార్కో రూబియో మాట్లాడారు. అందుకే ఆ విషయంపై నేను మాట్లాడను. చనిపోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తాను. క్షతగాత్రులు వేగంగా కోలుకోవాలని ఆకాంక్షిస్తాను. ఈ హీనమైన దాడికి పాల్పడిన వారికి శిక్ష పడాలని కోరుకుంటాను అని పేర్కొన్నారు. ఇక ఈ దాడి వెనక పాక్ హస్తం ఉందని భావిస్తున్నారా.. ఉద్రిక్తతలను తగ్గించడానికి ప్రయత్నిస్తారా అన్న ప్రశ్నలకు కూడా ఆమె స్పందించారు. పరిస్థితులు వేగంగా మారుతున్నట్లు మనం చూస్తున్నాం. వాటిని చాలా జాగ్రత్తగా గమనిస్తున్నాం. జమ్మూకశ్మీర్‌పై ఎటువంటి పొజిషన్ తీసుకోలేదని వ్యాఖ్యానించారు. ఈ దాడిపై తన సోషల్ మీడియా ట్రూత్‌లో ట్రంప్ తొలిరోజే పోస్టు చేశారు. కశ్మీర్ ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. తీవ్రవాదానికి వ్యతిరేకంగా భారత్‌కు అమెరికా మద్దతుగా నిలుస్తుంది. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నా. గాయపడినవారు త్వరగా కోలుకోవాలి. ప్రధాని మోదీ, భారత ప్రజలకు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని ట్రంప్ పేర్కొన్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
శనివారం 26 ఏప్రిల్ 2025 | కరీంనగర్





# ఉగ్రదాడి బాధాకరం

**● దాడిని ముక్త కంఠంతో ఖండిస్తున్నాం ● ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**ప్రజానావ, వేములవాడ:** జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడి బాధాకరమని, ఉగ్రదాడిని ముక్త కంఠంతో ఖండిస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం వేములవాడ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ అంబేద్కర్ చౌరస్తా నుంచి మహంకాళి చౌరస్తా వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విప్ పాల్గొని పాల్గొన్నారు. కశ్మీర్‌లోని ఉగ్రదాడిలో మరణించిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధార్యాన్ని కల్పించాలని రాజరాజేశ్వర స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. ఉగ్రదాడులతో చాలా దేశాలు ఇబ్బందులు పడుతున్నట్టు తెలిపారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే ఏ దేశం కూడా మనగడ సాధించలేదన్నారు. ఈ ఘటనను హేయమైన చర్యగా అభివర్ణించిన ఆయన ఇలాంటి కిరాతక చర్యలు భారత ప్రజల సమైక్యత, ధైర్యాన్ని దెబ్బతీయలేవని స్పష్టం చేశారు. ఈ దాడి చేసిన ఉగ్రవాదులను గుర్తించి వారిని మట్టుబెట్టాలని పేర్కొన్నారు. ఈ దాడికి బాధ్యత వహిస్తున్న ఉగ్రవాద సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని విప్ కోరారు.

## తడిగొండలో అగ్రికల్చర్ వర్శిటీ విద్యార్థుల రైతు సదస్సు



**ప్రజానావ, సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రొ.జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ విద్యార్థులు రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలోని కాపు సంఘంలో శుక్రవారం రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు విడుదల చేసిన కొత్త వరి, పెసర, మొక్కజొన్న, నువ్వుల రకాలు, వాటి నాణ్యత గురించి రైతులకి వివరించారు. పంట సాగు ఏ విధంగా చేస్తే దిగుబడి వస్తుంది.. ఆరుతడి ఎలా వేయాలి.. వాటి లాభాలపై రైతులకు తెలియచేశారు. రావేప్ విద్యార్థులు సమీకృత వ్యవసాయం, పురుగుల మందులు పిచికారీ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నాటకం రూపంలో తెలియచేశారు. అనంతరం వ్యవసాయానికి సంబంధించిన నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, విద్యార్థులు, గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## అసలేం జరిగింది?

**● ఒకే ఇంట్లో రెండు డెడ్‌బాడీలు ● విచారణ చేపట్టిన పోలీసులు ● గజసింగవరంలో ఉద్రిక్తత**

**ప్రజానావ, గంభీరావుపేట:** ఒకే ఇంట్లో రెండు డెడ్‌బాడీల నేపథ్యంలో పోలీసులు గంభీరావుపేట మండలం గజసింగవరంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రెండు రోజుల క్రితం శ్రీకాంత్ అనే యువకుడు తన ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడగా.. అదే ఇంట్లో రేఖ అనే వివాహిత మృతదేహం పడి ఉంది. అసలేం జరిగిందనే అంశంపై పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నారు. గురువారం ఉదయం ఉపాధిహామీ పనులకు సైతం వెళ్లి ఇంటికొచ్చిన రేఖ.. సాయంత్రానికి ఎదురింట్లో శవమై కనిపించడం సంచలనంగా మారింది. బీడీ కంపెనీకి వెళ్లే క్రమంలో శ్రీకాంత్ ఆమెను ఇంట్లోకి తీసుకెళ్లి లైంగికదాడికి పాల్పడ్డాడా..? ఈక్రమంలోనే ఆమె ప్రతిఘటించడంతో హత్యచేసి తాను ఆత్మహత్యకు పాల్పడ్డాడా? ఇంకా ఏమైనా కారణాలున్నాయా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన సమాచారం తెలుసుకున్న రేఖ భర్త మహేశ్ దుబాయి నుంచి హుటాహుటిన స్వగ్రామానికి చేరుకున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. తల్లిని కోల్పోయి ఇద్దరు కుమారులు రోధించడం గ్రామస్తులను కంటతడి పెట్టించింది.



## నెంబర్ ప్లేట్ల ట్యాంపరింగ్

**వేర్వేరుగా ఇద్దరిపై కేసు**




**ప్రజానావ, ఆదిలాబాద్ :** వాహనాల నెంబర్‌ప్లేట్లు మార్చి నడుపుతున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్టు ఆదిలాబాద్ డిఎస్పీ ఎస్ జీవన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విలేకరులకు వివరాలు వెల్లడించారు. ఆదిలాబాద్ ఒకటవ పట్టణ ఠాణాలో రాథోడ్ సతీష్ అనే వ్యక్తి తన బైక్‌నెంబర్‌కాకుండా బేల మండల కేంద్రానికి ఓ కారు నెంబర్ పెట్టుకున్నాడు. తన బైక్‌కు కాకుండా సదరు కారుకు ట్రాఫిక్‌ఫైన్లు పడాలనే దురుద్దేశంతో ఈ పని చేసినట్టు ఒప్పుకోగా, అతనిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్టు చెప్పారు. బజార్‌హత్నూర్ ఠాణా పరిధికి చెందిన సూర్యవంశీ ప్రకాష్ అనే వ్యక్తి ముత్యంపేటకు సంబంధించిన వ్యక్తి వాహనానికి ఇతర నెంబర్ వేసుకొని నడపడంతో అతనిపై కూడా కేసు నమోదు చేశారన్నారు. ఇతన్ని కోర్టు అనుమతి తర్వాత అరెస్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి నేరాలు మరెవరు పాల్పడకుండా ఉండాలని సూచించారు. నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## 'చలో వరంగల్' వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజానావ, ఖైరతాబాద్:** బీఆర్ఎస్ పార్టీ 'చలో వరంగల్' రజతోత్సవ వేడుకల వాల్ పోస్టర్‌ను జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించే రజతోత్సవ వేడుకలను జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## నేరాల నిర్మూలనకే కార్డెన్‌సెర్చ్



**ప్రజానావ, జైనూర్ :** నేరాల నిర్మూలనకే కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు జైనూర్ సీఐ రమేష్ అన్నారు. శుక్రవారం సిర్పూర్(యూ) మండలంలోని సేవదాస్ నగర్ గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ప్రతి ఇంటిని తనిఖీ చేసి, సరైన ధ్రువపత్రాలు లేని 6 బైక్‌లు, ఆటో, 8 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నామన్నారు. గుడుంబా తయారు చేసి అమ్మిన నలుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత విస్తృతంగా తనిఖీలు నిర్వహించి నేరాల నియంత్రణకు కృషి చేస్తామని తెలిపారు. యువత చెడు అలవాట్లకు బానిసకాకూడదని, పోలీసులు అన్ని విధాలుగా ప్రజలకు సహాయపడతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రామకృష్ణ, రవి కుమార్, ఏఆర్ ఎస్సైలు, కానిస్టేబుళ్లు ఉన్నారు.

## బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు



**ప్రజానావ, ఖానాపూర్:** కడెం మండలం ఉడుంపూర్, నర్సాపూర్ గ్రామాల నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు 100 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఖానాపూర్ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే బీఆర్ఎస్ పార్టీ తుఫాన్ వేగంతో అధికారంలోకి రావడం ఖాయమని, తెలంగాణ ప్రజలకు ఎల్లప్పుడూ గులాబీ జెండా అండగా ఉంటుందని, కాంగ్రెస్, బీజేపీ తెలంగాణకు చేసింది శూన్యమన్నారు. వరంగల్ లో జరిగే బీఆర్ఎస్‌రజతోత్సవ మహాసభకు కార్యకర్తలంతా సన్నద్ధం అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తకు ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజానావ, ఉట్నూర్ :** ఉట్నూర్ మండలం దంతనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు సనావుల్లా ఖాన్ హైదరాబాదులోని రెనోవా సెంచరీ ఆసుపత్రిలో ఓపెన్ హార్ట్ సర్జరీ చేసుకొని చికిత్స పొందుతుండగా, శుక్రవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆసుపత్రికి చేరుకొని పరామర్శించారు. డాక్టర్లతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఎమ్మెల్యే తనవంతుగా రూ.10వేల సహాయాన్ని అందించారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

**ప్రజానావ, బెజ్జూర్ :** మండలంలోని లంబాడిగూడ (తండాలో) ఎక్సైజ్ జిల్లా టాస్క్ ఫోర్స్ ఎస్ఐ రాజేశ్వర్ ఆధ్వర్యంలో ముందస్తు సమాచారం మేరకు గుడుంబా స్తావరాల నాటుసారా తయారు దారులపై దాడులు చేశారు. 100 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం.. పక్కా సమాచారం మేరకు మండలంలోని లంబాడి తండాలో దాడి చేయగా, 100 లీటర్ల బెల్లం పాకం గుడుంబా లభించినట్లు తెలిపారు. గుడుంబా తయారు చేసి అమ్ముతున్న బానోత్ హరి ప్రసాద్(లంబాడిగూడ), నాగుత్ విజయ్ (లంబాడిగూడ)ను అరెస్టు చేసినట్టు వివరించారు. అలాగుచ అవధుత సత్యనారాయణ(సల్గుపల్లి). కిరాణా షాపులో 75 కిలోల బెల్లం, 20కిలోల స్ఫటిక స్వాధీనం చేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ జిల్లా టాస్క్ ఫోర్స్ సిబ్బంది నవీన్, క్రిష్ణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..




# మలేరియా నిర్మూలనలో భాగస్వామ్యులు కావాలి

- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ఎల్లారెడ్డిపేట సీహెచ్సీ ఆవరణలో మలేరియా దినోత్సవంలో పాల్గొన్న కలెక్టర్



**ప్రజానావ, ఎల్లారెడ్డిపేట:** జిల్లాలో మలేరియాను సమూలంగా నిర్మూలించే ప్రక్రియలలో అందరూ భాగస్వామ్యులు కావాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మలేరియా నిర్మూలనపై ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై, అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మలేరియా వ్యాప్తి, వ్యాధి నిర్ధారణ, వైద్య సదుపాయం, వైద్యం అందించే విధానం తదితర అంశాలపై క్లుప్తంగా వివరించారు. జిల్లాలో గతేడాది మలేరియా కేసులు నమోదు కాలేదన్నారు. ఇందులో భాగస్వామ్యులైన వైద్యులు, సిబ్బంది, పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులు, సిబ్బందిని అభినందించారు. రానున్న రోజుల్లో కూడా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తూ ఇవే ఫలితాలు వచ్చేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైద్యులు, సిబ్బంది తమ పరిధిలోని వార్డులు, గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. దోమతెరలు వాడాలని, దోమలు కుట్టకుండా చూసుకోవాలని తదితర అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు.

### మురుగు కాలువలు శుభ్రం చేయాలి..

పంచాయతీ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తమ పరిధిలోని ప్రాంతాల్లో మురుగు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, ఎక్కడైనా మురుగునీరు నిలిస్తే బ్లీచింగ్ పౌడర్ వేసి, ఆయిల్ బాల్స్ వేయాలని దోమల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని దవాఖానాల్లో మలేరియా నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. వైద్యులు, సిబ్బంది మలేరియా లక్షణాలు ఉన్న వారికి నిర్ధారణ పరీక్షలు చేయాలని వారికి సరైన వైద్యం అందించాలని సూచించారు. ప్రజలు కూడా తమ పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. దీంతో వ్యాధుల వ్యాప్తి తగ్గుతుందని స్పష్టం చేశారు. వైద్యులు, సిబ్బంది తమ ఇల్లు, పరిసరాలు ఎంత శుభ్రంగా ఉంచుకుంటారో.. ప్రజలు కూడా అలాగే తమ ఇల్లు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రజిత, ప్రోగ్రామ్ ఆఫీసర్ అనిత, మెడికల్ ఆఫీసర్ ప్రదీప్, పీహెచ్ సీ డాక్టర్ సయ్యద్ సయిరా అంజుమ్, వైద్యులు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాల నియంత్రణకు సమన్వయంతో పని చేయాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**ప్రజానావ, సిరిసిల్ల:** మాదకద్రవ్యాల నియంత్రణకు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి నార్కో సమన్వయ సమావేశాన్ని ఎస్పీ మహేశ్ బీ గీతేతో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ముఖ్య ప్రణాళిక అధికారి ప్రస్తుతం క్రాప్ కటింగ్ పరిశోధనలు జరుపుతున్నారని, వీరితో సమయం చేసుకుంటూ ఎక్కడైనా గంజాయి సాగు జరుగుతుందో పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలో ముగుస్తున్నందున పరిసరాల్లో ఉన్న పాన్ షాప్ వంటి వాటిపై నిఘా పెట్టాలని సూచించారు. జిల్లాలో ఎక్కడా కూడా ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా చూడాలని అన్నారు. ప్రతి మండలంలో తహసీల్దార్, ఎంపీడీఓ, పోలీస్, మండల వ్యవసాయ అధికారి వైద్య అధికారులు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి డ్రగ్స్ నియంత్రణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న సినిమా థియేటర్ల పరిసరాలను రాత్రి సమయంలో ఆకస్మికంగా తనిఖీలు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న బార్లు, వైన్ షాప్ ప్రభుత్వ నిర్దేశిత సమయపాలన పాటించేలా చూడాలన్నారు. డ్రగ్స్ నియంత్రణ పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, అవగాహన కార్యక్రమాల్లో డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలు వివరించే వీడియోలను, పోస్టర్లను ప్రదర్శించాలని అన్నారు. డ్రగ్స్ పరీక్షల నిర్వహణకు అవసరమైన యూరిన్ కిట్లను పోలీసు, ఎక్సైస్ శాఖ అధికారుల వద్ద అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని కలెక్టర్ వైద్యారోగశాఖ అధికారికి సూచించారు.

### పక్కా నిఘా ఏర్పాటు చేశాం..

ఎస్పీ మహేశ్ బీ గీతే మాట్లాడుతూ సిరిసిల్ల జిల్లాలో డ్రగ్స్ మాదకద్రవ్యాల నియంత్రణకు పక్కా నిఘా ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు. డ్రగ్స్ చిన్న సంఖ్య లో ఉన్నా కూడా తప్పనిసరిగా సీజ్ చేయాలని అన్నారు. జిల్లాలో ఓపెన్ డ్రింకింగ్ బంద్ చేయాలన్నారు. ఆలయ పరిసరాల ప్రాంతంలో వైన్ షాప్ ఉండకుండా చూడాలని అన్నారు. గ్రామస్థాయి నుంచి డ్రగ్స్, గంజాయి అలవాటు ఉన్నట్లు ఏదైనా అనుమానం కలిగితే వెంటనే తమకు సమాచారం అందించాలని, తమవద్ద అవసరమైన మేర డ్రగ్స్ నిర్ధారణ కిట్లు, నార్కోటిక్స్ గుర్తించే డాగ్స్ అందుబాటులో ఉన్నాయని, వెంటనే పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలన వాల్ పోస్టర్స్, హ్యాండ్ బుక్‌లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారీ రాధాబాయి, అసిస్టెంట్ లేబర్ అధికారి నాజర్ అహ్మద్, డ్రాగ్ ఇన్‌స్పెక్టర్ భవాని, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఫుడ్ సేఫ్టీ అధికారి అనూష,విద్యా, వ్యవసాయ శాఖ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సంఘాల పేరుతో దోపిడీ

**ప్రజానావ, నేరడిగొండ :** సామాజిక సేవ పేరుతో రౌడీయిజం, వసూళ్లు, దోపిడీ, బెదిరింపులకు, తనిఖీలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడతాయని ఇచ్చోడ సీఐ ఈ భీమేష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా గురువారం నేరడిగొండ పోలీస్ స్టేషన్లో అరెస్ట్ అయిన జాదవ్ గోపాల్ (టైగర్ గ్రూప్ అధ్యక్షుడు) పై కేసు నమోదు చేసి, రిమాండ్కు పంపడం జరిగిందని తెలిపారు. ఇటీవల నేరడిగొండ మండలంలో పశువులు తరలిస్తున్న వాహనం ఆపి బెదిరింపులకు పాల్పడిన జాదవ్ గోపాల్ పై పశువులు తరలిస్తున్న వాహనం యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు నేరడిగొండ పోలీస్ స్టేషన్ లో పలు సెక్షన్లు విధించి కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. సామాజిక సేవ, సంఘాల పేరుతో ఎవరైనా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు, వసూళ్లకు పాల్పడిన చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని అన్నారు.

# భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ముస్తాబాద్ లో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సు



**ప్రజానావ, ముస్తాబాద్:** భూ సమస్యలు పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025పై అవగాహన సదస్సును ముస్తాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. ముందుగా ధరణి చట్టం.. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను వివరించారు. ప్రభుత్వం రూపొందించిన భూ భారతి అమల్లోకి వచ్చిందని, ముందుగా రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని వివరించారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రస్తుతం ధరణిలో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. భూ సమస్యలు హద్దుల సమస్యలు రాకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నూతన చట్టంలో జియో ట్యాగింగ్ తో.. అలాగే మ్యాప్ తో పాస్ పుస్తకాలను జారీ చేయనుందని వెల్లడించారు. దీంతో రైతులకు దారి సమస్య ఇతర ఇబ్బందులు ఎదురుకావని స్పష్టం చేశారు. అన్ని అర్హతలు ఉండి భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వారికి భూ భారతి చట్టంతో ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. అర్హులందరూ చట్టాన్నిసద్వినియోగం చేసుకొని హక్కులను పొందాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాధాభాయి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తలారి రాణి, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, తహశీల్దార్ సురేశ్ తదితరులున్నారు.

## సన్న వడ్ల సేకరణకు రైస్ మిల్లులు సిద్ధం

**ప్రజానావ, సిరిసిల్ల:** జిల్లాలో సన్న వడ్లు పండించిన రైతుల ధాన్యం సేకరించేందుకు రైస్ మిల్లర్లు సిద్ధంగా ఉన్నారని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో సన్న వడ్లు పండించిన రైతులు తమ గ్రామంలోని కొనుగోలు కేంద్రాల్లో సరైన తేమశాతంతో విక్రయించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని 18 రైస్ మిల్లులు సన్న వడ్లు సేకరించేందుకు సిద్ధంగా ఉన్నారని కలెక్టర్ వెల్లడించారు. సరైన ప్రమాణాలతో సన్నవడ్లు విక్రయించి రైతులు ప్రభుత్వమిచ్చే బోనస్ పొందాలని సూచించారు.

## ఫిల్మ్‌నగర్‌లో మహిళా సంఘాల క్యాండిల్ ర్యాలీ

**ప్రజానావ, ఖైరతాబాద్:** పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడని ఖండిస్తూ జుబ్లీహిల్స్ డివిజన్ ఫిల్మ్ నగర్‌లో మహిళా సంఘాలు నిరసన ర్యాలీ నిర్వహించారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదులను వెంటనే పట్టుకొని హతమార్చాలని డిమాండ్ చేశారు. ఈ దాడిలో మృతి చెందిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. అనంతరం మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని క్యాండిల్ ర్యాలీ తీశారు.







## ముస్లింల శాంతియుత ర్యాలీ

**ప్రజానావ, బెల్లంపల్లి:** పహల్గామ్ ఉగ్రవాద దాడికి వ్యతిరేకంగా శుక్రవారం బెల్లంపల్లిలో జామా మసీదు, మజీద్ ఏ రజా ఆధ్వర్యంలో దాడి మృతుల ఆత్మకు శాంతి కలగాలని శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు మసీదుల ఇమామ్‌లు మాట్లాడారు. కాశ్మీర్‌లో 28 మంది అమాయకులను హత్య చేసిన వ్యక్తులు ఇస్లాంకు చెందినవారు కాదని అన్నారు. ఇస్లాం ఎవరికీ హాని కలిగించదు.హదీసులలో ప్రవక్త ఒకసారి ఏమన్నారంటే వజూ సమయంలో చీమల గుంపు చనిపోతుందని ఏదైనా అంచనా ఉంటే అక్కడ వజూ కూడ చేయకూడదని ప్రస్తావించారు. చీమకు కూడా హాని చేయని మతం మనిషిని ఎలా చంపుతుందని అందుకే వారు ఇస్లాం మతం కాదు అన్నారు. హిందుస్థాన్ జిందాబాద్ పాకిస్తాన్ ముర్దాబాద్ అనే నినాదాలు బెల్లంపల్లి ముస్లింల దేశభక్తిని ప్రతిభింభించాయి. చివరికి ముస్లింలందరూ కలిసి నేరస్థులకు భయంకరమైన శిక్షను విధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జామా మజీద్ ఇమామ్ సహాబ్ మహమ్మద్ సాదిఖుల్ ఇస్లాం, రజా మస్జీద్ ఇమామ్ సహాబ్ మహమ్మద్ యూనుస్ రజా, జామా మసీద్ అధ్యక్షులు ఎం ఎ రహిమాన్,రజా మసీద్ అధ్యక్షులు మొహమ్మద్ ఖలీల్, ఈద్గా, ఖబరస్తాన్ అధ్యక్షులు మిర్జా ఖదీర్ బైగ్, మదర్సా అధ్యక్షులు ముక్తార్ ఖాదిరి గారు,మీర్జా మహబూబ్ బేగ్ మరియు బెల్లంపల్లి ముస్లిం ప్రజలు పాల్గొన్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
శనివారం 26 ఏప్రిల్ 2025 కరీంనగర్


# చెపాక్‌లో చెన్నైకి షాకిచ్చిన సన్‌రైజర్స్

## ఇషాన్, మెండిస్ మెరుపులు





**చెన్నై:** ఐపీఎల్ రికార్డు బ్రేకర్ సన్‌రైజర్స్ హైదరాబాద్ కీలక పోరులో గర్జించింది. 18వ సీజన్ ప్లే ఆఫ్స్ ఆశల్ని సజీవంగా ఉంచుకుంటూ అద్భుత విజయం సాధించింది. చెపాక్ స్టేడియంలో టాపార్డర్ విఫలమైనా ఇషాన్ కిషన్(44) చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్లను ఉతికేశాడు. అనికేత్ వర్మ(19) రాణించినా.. నూర్ అహ్మద్() తిప్పేయగా సగం వికెట్లు పడ్డాయి. అయినా సరే ఏమాత్రం ఒత్తిడికి లోనవ్వని కమిందు మెండిస్(30 నాటౌట్), నితీశ్ కుమార్ రెడ్డి(19 నాటౌట్)లు ధనాధన్ ఆడి హైదరాబాద్‌ను విజయతీరాలకు చేర్చారు. ఆడిన 9 మ్యాచుల్లో ఏడింటా ఓడిన సీఎస్కే అనధికారికంగా ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించినట్టే.

ఐపీఎల్ 18వ సీజన్‌లో వరుస ఓటములతో 9వ స్థానంలో ఉన్న సన్‌రైజర్స్ చావోరేవో పోరులో చెలరేగింది. పేసర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో చెపాక్ స్టేడియంలో సూపర్ కింగ్స్‌ను భారీ స్కోర్ చేయకుండా కట్టడి చేసింది. ఆపై స్వల్ప ఛేదనను 19 ఓవర్లో 5 వికెట్ల నష్టానికి ఛేదించింది. సన్‌రైజర్స్‌కు సీఎస్కే పేసర్ ఖలీల్ అహ్మద్ పెద్ద షాకిచ్చాడు. రెండో బంతికే ఓపెనర్ అభిషేక్ శర్మ(0)ను ఔట్ చేశాడు. అభి ఆడిన బంతిని అన్షుల్ కంబోజ్ సులువుగా అందుకున్నాడు. ఆ తర్వాత ఇషాన్ కిషన్ జతగా హెడ్ ధాటిగా ఆడాడు. ఇద్దరూ బౌండరీలతో చెలరేగారు. అయితే.. పవర్ ప్లే ముగుస్తుందనగా హెడ్‌ను బౌల్డ్ చేసి బ్రేకిచ్చాడు.ఆ తర్వాత వచ్చిన హెన్రిచ్ క్లాసెన్(7) క్రీజులో కుదురుకునేలోపే జడేజా బౌలింగ్‌లో హుడా చేతికి దొరికాడు. అంతే.. 3 వికెట్లు పడ్డాయి. అనికేత్ వర్మ(19).. సామ్ కరణ్ వేసిన 10 ఓవర్లో ఇషాన్ ఫోర్, అనికేత్ సిక్సర్ బాదడంతో స్కోర్ 60 దాటింది. నాలుగో వికెట్‌కు 36 రన్స్ జోడించిన ఈ ద్వయాన్ని నూర్ అహ్మద్ విడదీశాడు. ఇషాన్ ఆడిన బంతిని సామ్ కరన్ అద్భుతంగా క్యాచ్ అందుకున్నాడు. ఆ కాసేపటికే అనికేత్‌ను నూర్ ఔట్ చేయగా 13.5 ఓవర్లకు సన్‌రైజర్స్ సగం వికెట్లు కోల్పోయింది. అప్పటికీ విజయానికి 37 బంతుల్లో 49 రన్స్ అవసరం.

**కమిందు, నితీశ్ జోరు..**

ఐదు వికెట్లు పడినా కమిందు మెండిస్(30 నాటౌట్) ఏమాత్రం ఒత్తిడికి లోనవ్వలేదు. నూర్ అహ్మద్ వేసిన 16వ ఓవర్లో స్వీప్ షాట్లతో రెండు ఫోర్లు రాబట్టాడు. రెండు నో బాల్స్ కూడా తోడవ్వగా 13 రన్స్ వచ్చాయి. నితీశ్ కుమార్ రెడ్డి(19 నాటౌట్) పథిరన బౌలింగ్‌లో రెండు ఫోర్ బాది జట్టు స్కోర్ 140 దాటించాడు. దాంతో, హైదరాబాద్ విజయానికి చేర-వైంది. జడేజా వేసిన 18వ ఓవర్లో మెండిస్ మూడు డబుల్స్ తీసి జట్టుకు 5 వికెట్ల విజయాన్ని కట్టబెట్టాడు.

**బ్రెవిస్ ఒక్కడే..**

ప్లే ఆఫ్స్ రేసులో వెనకబడిన సన్‌రైజర్స్ హైదరాబాద్ కీలక పోరులో పంజా విసిరింది. టాస్ గెలిచి చెన్నై సూపర్ కింగ్స్‌ను బ్యాటింగ్ ఆహ్వానించిన కమిన్స్ సేన పవర్ ప్లేలోనే ఆతిథ్య జట్టుకు షాకిచ్చింది. 47 వద్ద మూడో వికెట్ పడిన సీఎస్కేను తొలి మ్యాచ్ ఆడుతున్న డెవాల్డ్ బ్రెవిస్(42), రవీంద్ర జడేజా(21), శివం దూబే(12)లు ఆదుకున్నారు.

ధాటిగా ఆడుతున్న జడ్డూను కమిండ్ మెండిస్ బౌల్డ్ చేయడంతో సీఎస్కే కోలుకోలేకపోయింది. హర్షల్ పటేల్(4-28) సీఎస్కే మిడిలార్డర్‌ను క్రీజులో నిలువనీయలేదు. బ్రెవిస్ మెరుపులకు ముగింపు పలికిన అతడు.. ధోనీ(6), నూర్ అహ్మద్(2)లను ఔట్ చేసి చెన్నైని ఆలౌట్ అంచున నిలిపాడు. డెత్ ఓవర్లలో దీపక్ హుడా(22) ధనాధన్ ఆడి జట్టుకు పోరాడగలిగే స్కోర్ అందించాడు. అతడు 20వ ఓవర్ ఐదో బంతికి ఔటవ్వడంతో సీఎస్కే 154 రన్స్‌కు ఆలౌటయ్యింది.



## విరాట్ అలా చేయకుండా ఉండాల్సింది

### మాజీ క్రికెటర్ సురేశ్ రైనా

న్యూఢిల్లీ: రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అంతర్జాతీయ టీ20లకు రిటైర్మెంట్ పలికినా, ప్రస్తుత ఐపీఎల్‌లో సూపర్ ఫామ్‌తో రెచ్చిపోతున్నాడు. రీసెంట్‌గా చిన్నస్వామి వేదికగా రాజస్థాన్‌తో మ్యాచ్‌లోనూ అదిరే బ్యాటింగ్‌తో అదరదగొట్టాడు. 42 బంతుల్లోనే 70 పరుగులతో రాణించి సత్తా చాటాడు. ఈ క్రమంలో విరాట్‌పై మాజీ క్రికెటర్ సురేశ్ రైనా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. విరాట్ తొందరపడి టీ20లకు గుడ్ బై చెప్పాడని అన్నాడు. 2026 టీ20 వరల్డ్‌కప్ వరకు అతడు ఉండాల్సిందని అభిప్రాయపడ్డాడు. 'టీ20 క్రికెట్‌కు విరాట్ తొందరగా రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం అతడు మంచి రిథమ్‌లో ఉన్నాడు. ఈ ఫామ్ చూస్తుంటే 2026 టీ20 వరల్డ్‌కప్ వరకు కొనసాగాల్సిందని అనిపిస్తుంది. రీసెంట్‌గా ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీలోనూ బాగా ఆడాడు. ఫిట్‌నెస్ మెయింటెనెన్స్ కూడా పీక్స్‌లో ఉంది' అని స్పోర్ట్స్ ఛానెల్‌తో మాట్లాడిన రైనా విరాట్‌పై ప్రశంసలు కురిపించాడు. కాగా, 2024 టీ20 వరల్డ్‌కప్ ఫైనల్ తర్వాత విరాట్ పొట్టి ఫార్మాట్ క్రికెట్‌కు గుడ్ బై చెప్పాడు.కాగా, రాజస్థాన్‌తో మ్యాచ్‌లో విరాట్ అరుదైన రికార్డు సాధించాడు. చిన్నస్వామి మైదానంలో 3500 టీ20 పరుగులు పూర్తి చేసుకున్న ప్లేయర్‌గా రికార్డు సృష్టించాడు. విరాట్ 105 ఇన్నింగ్స్‌ల్లో ఈ మైలురాయి అందుకున్నాడు. ప్రపంచ క్రికెట్‌లో టీ20 ఫార్మాట్‌లో ఒకే వేదికపై 3500 పరుగులు చేసిన తొలి బ్యాటర్‌గా విరాట్ ఘనత సాధించాడు. ఇప్పటివరకు బంగ్లాదేశ్ సీనియర్ ప్లేయర్ ముష్ఫికర్ రహీమ్ మిర్పూర్ మైదానంలో 3,373 పరుగులు చేశాడు. అతడు ఈ వేదికపై 136 ఇన్నింగ్స్ ఆడాడు. ప్రస్తుత ఐపీఎల్‌లో విరాట్ పరుగుల వరద పారిస్తున్నాడు. 9 మ్యాచ్‌ల్లో 65 సగటుతో 392 పరుగులు చేశాడు. ఇందులో 5 హాఫ్ సెంచరీలు ఉండడం విశేషం. తాజాగా రాజస్థాన్ రాయల్స్‌పై సూపర్ ఇన్నింగ్స్‌తో ఆరెంజ్ క్యాప్ రేస్‌లో రెండో స్థానంలోకి దూసుకొచ్చాడు. ప్రస్తుతం గుజరాత్ బ్యాటర్ సాయి సుదర్శన్ 417 పరుగులతో టాప్?లో కొనసాగుతున్నాడు.

## ఆండ్రీ రస్సెల్‌ను సరిగ్గా ఉపయోగించుకోవడం లేదు

### కేకేఆర్ పేలవమైన ప్రదర్శనపై అనిల్ కుంబ్లే



**కోల్‌కతా:** ఐపీఎల్ 2024 టైటిల్‌ను శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీలో కోల్‌కతా నైట్ రైడర్స్ గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఈ సారి కొత్త కెప్టెన్ అజింక్య రహానే నాయకత్వంలో కేకేఆర్ అద్భుతంగా రాణిస్తుందని ఊహించారు. కానీ ఇది ఇంకా జరగలేదు. కోల్‌కతా నైట్ రైడర్స్ ప్రదర్శన పేలవంగా ఉంది. ఇప్పటివరకు ఆడిన 8 మ్యాచ్?ల్లో కేకేఆర్ 3 మ్యాచ్‌ల్లో గెలిచి 5 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. కేకేఆర్ పేలవమైన ప్రదర్శనపై భారత మాజీ ఆటగాడు అనిల్ కుంబ్లే ప్రశ్నలు లేవనెత్తారు. ఆండ్రీ రస్సెల్‌ను సరిగ్గా ఉపయోగించుకోవడం లేదని కుంబ్లే భావిస్తున్నాడు. జియో హాట్‌స్టార్‌లో అనిల్ కుంబ్లే మాట్లాడుతూ.. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు ఆండ్రీ రస్సెల్‌ను సరిగ్గా ఉపయోగించుకోవడం తాను భావిస్తున్నానని అన్నాడు. రస్సెల్?ను ముందే బ్యాటింగ్‌కు పంపాలని.. అతనికి మరిన్ని అవకాశాలు రావాలని సూచించాడు. పంజాబ్‌తో కేకేఆర్ ఓడిపోయిన మ్యాచ్‌లో కూడా అదే జరిగిందని చెప్పుకొచ్చాడు. ఆ సమయంలో డగౌట్‌లో నిర్ణయం ఇలా ఉండాలని అనిల్ కుంబ్లే చెప్పాడు. రస్సెల్ నువ్వు వెళ్లి త్వరగా ముగించడానికి ప్రయత్నించు.. మొదటి బంతికే నువ్వు ఔటైనా పర్వాలేదు.. మన దగ్గర ఇంకా కొంతమంది బ్యాటర్లు మిగిలి ఉన్నారని ప్రోత్సహించి ఉంటే బాగుండేదని అనిల్ కుంబ్లే పేర్కొన్నాడు. కానీ అది జరగలేదని కుంబ్లే మండిపడ్డాడు.ఆండ్రీ రస్సెల్ బ్యాటింగ్ చేయడానికి వచ్చినప్పుడు అతను బౌలర్లతో కలిసి ఆడవలసి వచ్చిందన్నాడు. చివరి మ్యాచ్‌లో కూడా రస్సెల్ వచ్చే సమయానికి మ్యాచ్ దాదాపుగా ముగిసిందన్నాడు. ఓవర్‌కు 17 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు అవసరం ఉన్న సమయంలో వచ్చాడని చెప్పాడు. ఇది ప్రతిసారీ కాదు.. 10 లేదా 20 మ్యాచ్‌లకు ఒకసారి జరగవచ్చని తెలిపాడు. కాబట్టి కేకేఆర్ దీని గురించి ఆలోచించి ఒక పరిష్కారం కనుగొనవలసి ఉంటుందని తాను భావిస్తున్నట్లు అనిల్ కుంబ్లే స్పష్టం చేశాడు. గత సీజన్‌లో 19 వికెట్లతో పాటు 222 పరుగులు చేసిన రస్సెల్‌ను కేకేఆర్ రూ. 12 కోట్లకు రిటైన్ చేసుకుంది. ఒకప్పుడు ఒంటి చేత్తో మ్యాచ్‌లను గెలిపించిన రస్సెల్.. ఇప్పుడు భారీ షాట్లు ఆడేందుకే తడబడుతున్నాడు. ఈ క్రమంలోనే రస్సెల్ పని అయిపోయిందని, అతన్ని తుది జట్టులో నుంచి తప్పించడం ఉత్తమమని అభిమానులు.. కేకేఆర్‌కు సూచిస్తున్నారు. ఈ సీజన్‌తోనే రస్సెల్ కెరీర్ ముగిసినట్లేనని, వచ్చే సీజన్‌లో అన్‌సోల్డ్‌గా నిలుస్తాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. రస్సెల్ కారణంగా కేకేఆర్‌కు రూ. 12 కోట్ల బొక్క అని అభిప్రాయపడుతున్నారు. ఇప్పటి వరకు 8 మ్యాచ్‌లు ఆడిన కేకేఆర్.. మూడు విజయాలు మాత్రమే నమోదు చేసి పాయింట్స్ టేబుల్‌లో ఏడో స్థానంలో కొనసాగుతోంది. ఈ సీజన్‌లో కేకేఆర్ ఇంకా 6 లీగ్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. కేకేఆర్ ప్లే ఆఫ్స్ చేరాలంటే ఈ 6 మ్యాచ్‌ల్లో ఐదు గెలవాలి. అప్పుడే 16 పాయింట్లతో ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధిస్తుంది. ఒక్క మ్యాచ్ ఓడినా.. ఇతర జట్ల ఫలితాలు, నెట్‌రన్‌రేట్‌పై ఆధారపడాల్సి ఉంటుంది. మూడు ఓడితే మాత్రం అధికారికంగా టోర్నీ నుంచి నిష్క్రమిస్తోంది.

## 18వ సీజన్‌లో ఎన్నో రికార్డులు బ్రేక్

**ముంబై:**

ఐపీఎల్ 2025లో సగం మ్యాచ్‌లు పూర్తయ్యాయి. దీంతో ప్లే ఆఫ్స్ రేసు తారాస్థాయికి చేరుకుంది. ఈ లీగ్‌లో కొన్నిసార్లు అత్యల్ప స్కోర్లు నమోదవుతుండగా, మరికొన్ని సార్లు ఫోర్లు, సిక్సర్లతో భారీ స్కోర్లు నమోదవుతున్నాయి. దీంతో రికార్డ్ బ్రేకింగ్ ఛేధనలు కూడా కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో 18వ సీజన్‌లో ఎన్నో రికార్డులు బ్రేక్ అవుతున్నాయి. ఒకే ఓవర్‌లో అత్యధిక పరుగులు కూడా నమోదవుతున్నాయి. ఒక ఓవర్‌లో 36 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు సాధించవచ్చని అందరికీ తెలిసిందే. కానీ, ఒకే ఓవర్‌లో 36 పరుగులకు రెట్టింపు కంటే ఎక్కువ వచ్చాయని మీకు తెలుసా? అవును, ఓ ఓవర్‌లో 77 పరుగులు వచ్చాయి. ఇందులో 8 ఫోర్లు, 6 సిక్సర్లు వచ్చాయి. ఇది ఓ ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లో నమోదవ్వడం గమనార్హం. ఈ మ్యాచ్‌లో కేవలం 2 ఓవర్లలోనే 94 పరుగులు నమోదయ్యాయి. ఇది క్రికెట్ ప్రపంచంలో సంచలనం సృష్టించింది. ఈ మ్యాచ్ గురించి తెలియాలంటే, 1990 సంవత్సరంలోకి వెళ్లాల్సిందే. క్రైస్ట్‌చర్చ్‌లోని కాంటర్‌బరీ వర్సెస్ వెల్లింగ్టన్ మధ్య ఫస్ట్ క్లాస్ మ్యాచ్ జరిగింది. ఈ షెల్ ట్రోఫీ మ్యాచ్‌లో ఒక అద్భుతం జరిగింది. చివరి రోజున, కాంటర్బరీ గెలవడానికి 2 ఓవర్లలో 95 పరుగులు అవసరం. అంతా ఈ మ్యాచ్ గురించి ఆశ వదులుకున్నారు. కానీ, ఒక్క ఓవర్ మ్యాచ్ ఫలితాన్ని మార్చేసింది. వెల్లింగ్టన్ బౌలర్ బెర్ట్ వాన్స్ ఒక ఓవర్లో 22 బంతులు వేశాడు. ఇందులో 17 నో బాల్స్ ఉన్నాయి. ఈ ఓవర్‌ను లెక్కించడంలో అంపైర్ కూడా అలసి పోయాడు. ఈ ఓవర్‌లో మొత్తం 77 పరుగులు వచ్చాయి. ఇందు లో 8 సిక్సర్లు, 6 ఫోర్లు ఉన్నాయి. కాంటర్బరీ బ్యాట్స్‌మన్ లీ జర్మన్ 22 బంతుల్లో 70 పరుగులు చేశాడు. చివరి ఓవర్లో జట్టు గెలవడానికి కేవలం 18 పరుగులు మాత్రమే అవసరం. కానీ ఈ ఇద్దరు బ్యాటర్స్ కలిసి 17 పరుగులు చేయగలిగారు. ఈ విధంగా 2 ఓవర్లలో 94 పరుగులు వచ్చాయన్నమాట. ఈ రికార్డు ఇప్పటికీ చెక్కుచెదరకుండా నిలిచిపోయింది.

## ఆ నలుగురంటే నాకు చాలా భయం

### మా జట్టులో అనికేత్ వర్మ అద్భుతం.. ఎస్ఆర్‌హెచ్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్



**చెన్నై:** వచ్చామా.. బాదామా.. వెళ్లామా.. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ వ్యూహం ఇదే. అదే ఆ జట్టును గతేడాది ఐపీఎల్ ఫైనల్‌కు చేర్చింది. కానీ ఈ సారి అంచనాలు తారుమ-రయ్యాయి. ఐపీఎల్ 2025లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అంచనాలను అందుకోలేకపోతోంది. 200 స్కోరు కూడా కొట్టలేక కష్టపడుతోంది. పేలవ ప్రదర్శనతో ప్లే ఆఫ్స్ అవకాశాలను కూడా సంక్లిష్టం చేసుకుంది. ఇంకా చెప్పాలంటే అత్యుత్తమం నుంచి అథఃపాతాళానికి పడిపోతోంది. ఈ నేపథ్యంలో ఎస్ఆర్‌హెచ్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ జట్టు అగ్రెస్సివ్ క్రికెట్ గురించి మాట్లాడాడు. ఆటగాళ్ల గురించి కీలక వ్యాఖ్యలు చేశాడు."మా జట్టులో అనికేత్ వర్మ అద్భుతం. ట్రైనింగ్, వార్మప్ మ్యాచుల్లో మమ్మల్ని బాగా ఇంప్రెస్ చేశాడు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా సిక్సులను వేగంగా బాదగలడు. స్పిన్నర్లపై అయితే విరుచుకుపడతాడు. అతడు ఆడే షాట్లు అద్భుతంగా ఉంటాయి." జట్టులోని యంగ్ స్టర్స్‌తో కలిసి ఆడుతోన్న అనుభవం గురించి మాట్లాడుతూ.. "ముందుగా వాళ్లను నేను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తాను. వాళ్లు ఏఏ పరిస్థితుల్లో ఎలాంటి ప్రదర్శన చేయగలరో గమనిస్తాను. అనికేత్ వర్మ, ఇషాన్ కిషన్ అటాకింగ్ స్టైల్ ఆడతారు. మ్యాచును కంట్రోల్ చేస్తారు."""మా జట్టులోని చాలా వరకు ఆటగాళ్లు అటాకింగ్ క్రికెట్ ఆడతారు. తొలి మ్యాచులో 280 స్కోరు చేశారు. అది అనుకోకుండా వచ్చింది కాదు. క్యాల్కులేటెడ్‌గా ఆడింది. మా జట్టులో అటాకింగ్ బ్యాటింగ్ ఆర్డర్ ఉండడంతో, షాట్లు బాగా ఆడతాం. మా ప్లేయర్లు 200 స్ట్రైక్ రేటుతో ఆడాలి. వాళ్లను మేం ఎప్పుడు ప్రోత్సాహిస్తాం. అయితే ప్రస్తుతం మా బ్యాటింగ్ లైనప్ లో ఉన్న ఒకరు లేదా ఇద్దరు అద్భుతంగా రాణిస్తే చాలు.. మేం విజయం సాధిస్తాం. అలాంటి బ్యాటింగ్ లైనప్ ను ఎదుర్కొనేందుకు నేను కూడా భయపడతాను. ఎందుకంటే మా వాళ్లలో ఒక్క బ్యాటర్ ఫామ్ లో వచ్చాడంతో 30 బంతుల్లోనే 100 స్కోరు చేయగలిగే సామర్థ్యం ఉంది. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, నితీశ్ కుమార్, క్లాసెన్ వీళ్లంతా.. టీ20లో బ్యాటింగ్‌ను నెక్ట్స్ లెవల్‌కు తీసుకెళ్లారు."""అందరూ గతేడాది మా బ్యాటింగ్ లైనప్ గురించి మాట్లాడారు. కానీ మా బౌలింగ్ యూనిట్ లోనూ ఎంతో అనుభవజ్ఞులైన ఆటగాళ్లు ఉన్నారు. ఓ కెప్టెన్ గా వాళ్లు జట్టుకు ఎంత ముఖ్యమో నాకు తెలుసు. నటరాజన్, భువనేశ్వర్ కుమార్, జయదేవ్ ఉనద్కత్ వంటి ఆటగాళ్లు ఉన్నారు." అని ప్యాట్ కమిన్స్ చెప్పుకొచ్చాడు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
8 కరీంనగర్ శనివారం 26 ఏప్రిల్ 2025



## రుహానీ శర్మ.. క్యూట్ లుక్కులోనే హీటెక్కించేసిందిగా..

టాలీవుడ్‌లో గ్లామరస్ బ్యూటీగా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు అందుకున్న నటీమణులలో రుహానీ శర్మ ఒకరు. తొలి చిత్రం 'చి.ల.సౌ'లో తన అణకువ నటనతో మంచి మార్కులు కొట్టేసింది. ఆ తరువాత కూడా ఆమె చేసిన సినిమాలు పెద్దగా హిట్లు కాకపోయినా ఆమెకు ఓ స్పెషల్ ఫాలోయింగ్ ఏర్పడింది. స్క్రీన్‌పై నెచ్చెలి క్యారెక్టర్లతో మెప్పించిన ఈ భామ, సోషల్ మీడియాలో మాత్రం మోడ్రన్ ట్రెండ్‌ను చూపిస్తూ నెటిజన్లను మెస్మరైజ్ చేస్తోంది. ఇటీవల రుహానీ పోస్ట్ చేసిన కొన్ని ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. వైట్ టీషర్ట్, బ్లాక్ షార్ట్‌లలో ఉన్న ఆమె లుక్స్ అదిరిపోయాయి. స్టైలింగ్‌లో రుహానీ చేసిన ఈ ఫోటో షూట్‌కు నెటిజన్ల నుంచి అదిరే స్పందన వస్తోంది. కెమెరా ముందే కాదు.. కెమెరా వెనుక కూడా తన స్టైయిలిష్ పర్సనాలిటీతో ఆకట్టుకుంటోంది ఈ నటి. ఆమె హైట్, హార్స్‌ఫుల్ లుక్స్‌కు మిక్స్ అయిన ఈ డ్రెస్ సెలక్షన్ ఆమెకు మరింత ఆకర్షణను తెచ్చిపెట్టింది. కుర్చీలో కూర్చున్న ఫోజ్ నుంచి.. నిలబడ్డ శాట్స్ దాకా, ప్రతీ ఒక్కటి రుహానీ గ్లామర్‌ను ఎలివేట్ చేశాయంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ప్రస్తుతం ఈ పిక్స్ వైరల్‌గా మారడంతో ఆమె ఇన్‌స్టాలో ఫాలోవర్లు మరింత పెరుగుతున్నారు. ఫొటో షేర్ చేసిన తక్కువ సమయంలోనే 38 వేలకు పైగా లైక్స్ రావడం చూస్తుంటే.. రుహానీకి ఉన్న ఫాలోయింగ్ అర్థమవుతుంది. ప్రస్తుతం ఆమె తమిళం, మలయాళం భాషల్లోనూ అవకాశాలు అందుకుంటోంది. తెలుగులో కొన్ని కొత్త కథలు కూడా ఆమెను టచ్ చేస్తున్నాయట. ఇక ఈ పిక్స్ చూస్తుంటే త్వరలోనే ఓ బిగ్ బ్రేక్ కొట్టే ఛాన్స్ ఉందని అభిమానులు భావిస్తున్నారు. సమయానుకూలంగా ట్రెండీ ఫోటోషూట్లతో బిజీగా ఉండే రుహానీ, తన ఫిట్‌నెస్‌ను కూడా చాలా కేర్‌ఫుల్‌గా మెయింటేన్ చేస్తోంది.



## సూర్యతో మరోమారు జతకట్టబోతున్న కీర్తి

కీర్తి సురేష్..పేరు చెబితే మహానటి సినిమానే గుర్తుకు వస్తుంది. మూవీలో సావిత్రిగా నటించి అందరి మన్ననలు అందుకుంది. ఇక కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. కీర్తి సురేష్ టాలీవుడ్ టాప్ హీరోల సరసన కూడా నటించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. అప్పట్లో కీర్తి సురేష్‌ని వరుస హిట్స్ పలకరించిన ఇప్పుడు మాత్రం హిట్ దొరకడం కష్టంగా మారింది. గత కొంత కాలంగా టాలీవుడ్‌లో కూడా అవకాశాలు దక్కించుకోలేకపోతుంది. టాలీవుడ్ సినిమాలకు దూరంగా ఉంటు-న్న ఈ ముద్దుగుమ్మ.. కోలీవుడ్, బాలీవుడ్ లో మాత్రం పలు సినిమాలో నటిస్తూ బిజీ బిజీగా గడుపుతుంది. మొదట్లో పద్దతిగా ఉన్న కీర్తి సురేష్ ఇటీవల గ్లామర్ డోస్ కూడా పెంచింది. పెళ్లయిన తర్వాత అమ్మడు గ్లామర్ షోలకు దూరంగా ఉంటుందని అంతా అనుకున్నారు దీనికి భిన్నంగా ముందుకంటే మరింతగా గ్లామర్ షోలు చేస్తూ రెచ్చిపోతుంది. గత సంవత్సరం అట్లీ- నిర్మాణంలో విడుదలైన బేబీ జాన్ చిత్రం ద్వారా హిందీలోకి అడుగుపెట్టింది కీర్తి సురేష్. ఆ చిత్రంతో కీర్తి బాలీవుడ్‌లో సత్తా చాటాలని అనుకుంది. కాని మూవీ పరాజయం చెందడంతో తిరిగి దక్షిణాది సినిమాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించుకుందిట. రీసెంట్ గా కీర్తి సురేష్ మరో జాక్‌పాట్ కొట్టినట్టు తెలుస్తోంది సార్, లక్కీ బాస్కర్ వంటి విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందనున్న చిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటించనున్నారట. సూర్యా 46వ సినిమాగా ఈ చిత్రం రూపొందుతుండగా, ప్రస్తుతం ఈసినిమాకు సబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ నడుస్తోంది. 7 ఏళ్ల క్రితం సూర్య, కీర్తి సురేష్ కాంబినేషన్ లో గతంలో ఒక సినిమా వచ్చింది. విగ్నేష్ శివన్ దర్శకత్వంలో వచ్చిన ఓ సినిమాలో వీరిద్దరు జంటగా నటించారు. కాని ఆ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఈ సినిమా వచ్చిన దాదాపు 7 సంవత్సరాల విరామం తర్వాత మళ్ళీ సూర్యతో కలిసి నటిస్తుంది. మరి ఈ చిత్రంతో అయిన అమ్మడి ఫేట్ మారుతుందా చూడాలి.

## అనసూయ.. చీరలో కూడా స్టన్నింగ్..

టీవీ యాంకర్‌గా కెరీర్‌ను ప్రారంభించిన అనసూయ, తన ఎనర్జిటిక్ హోస్టింగ్ స్టైల్‌తో ఫ్యాన్ ఫాలోయింగ్‌ను ఏర్పరుచుకుంది. కానీ అక్కడితో ఆగలేదు. సిల్వర్ స్క్రీన్‌పై అడుగుపెట్టి విలక్షణ పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ, ఒక నటి గా తన ప్రత్యేకతను నిలబెట్టుకుంది. "రంగస్థలం" సినిమాలో రంగమ్మత్త పాత్ర ఆమెకు గుర్తింపు తీసుకువచ్చింది. అప్పటి నుంచి గ్లామర్, పవర్‌ఫుల్ రోల్స్‌తో పాటు సోషల్ మీడియాలోనూ క్రేజ్ పెంచుకుంటూ వస్తోంది. ఇప్పుడు అనసూయ తన కొత్త లుక్‌తో మళ్లీ ఫ్యాన్స్ మనసులు దోచేస్తోంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోలు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. బంగారు వర్ణం కలిగిన చీరలో అనసూయ సంప్రదాయ సౌందర్యాన్ని మలుపుతిప్పినట్టుగా కనిపిస్తోంది. ఈ చీరలోని పింక్, గ్రీన్ పువ్వుల డిజైన్లు అందరినీ ఆకర్షించగా, బోల్డ్ లుక్‌కు బదులుగా కాస్త నెమ్మదిగా నవ్వుతూ ఆమె ఇచ్చిన స్టిల్స్ అభిమానులను ఆకట్టుకున్నాయి. ఈ లుక్‌కు మేకోవర్‌గా చేసిన జ్యువెల్లరీ, మెరిసే చీర, ఎర్రకళ్ల బ్లౌజ్ కూడా అదనపు ఆకర్షణగా నిలిచాయి. అనసూయ ధరించిన చెవిపోగులు, చేతికడులు ఆమె సంప్రదాయ అందాన్ని మరింతగా హైలైట్ చేశాయి. ముఖ్యంగా ఆమె జడలో పెట్టిన పుష్పాల అలంకరణ ప్రత్యేకంగా చూపుతుంది. మేకప్ సాఫ్ట్‌గా ఉండగా, హైలైట్ అయిన అనసూయ నవ్వే ప్రధాన అస్త్రం అని చెప్పవచ్చు. ఈ ఫోటోలకు 3 గంటల్లోనే వేల సంఖ్యలో లైక్స్ రావడం చూస్తే, అనసూయకి ఉన్న క్రేజ్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. ఇలా ఫ్యాషన్‌లో ముందుండే అనసూయ ఈసారి సంప్రదాయానికి టచ్ ఇచ్చి అభిమానులను ఆశ్చర్యపరిచింది. ఆమె చూపించిన ఈ లుక్ ఒక పండగ స్పెషల్‌లా అనిపిస్తోంది.






Printed, Published and Owned by **Adula Thirupathi,** and Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, and Published from 2-5-23, Mudhiraj street,Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi. RNI NO : TELTEL/2023/87657** Email: prajanaava@gmail.com. Phone No: **99484 33277.**